# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
5-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 132

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## తెలంగాణలో జెన్ జీ తుస్!

### ఫలించని కేటీఆర్ ప్రయత్నాలు

రేవంత్ క్రిమినల్ వేస్ట్ కామెంట్ చుట్టూ గులాబీ పార్టీ రాజకీయం

యువత రోడ్లపైకి వచ్చి పోరాటం చేయాలని నినాదం

పట్టించుకోని తెలంగాణ సమాజం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** దేశవ్యాప్తంగా వినిపిస్తున్న పేరు జెన్ జీ. ఈ ఉద్యమంతో ప్రతిపక్షాలు కొంత ఊపిరి పీల్చుకుంటున్నాయి.. కొత్త రాజకీయ పార్టీలకు సరికొత్త అవకాశం దొరుకుతోంది.

- మిగతా 2వ పేజీలో

## క్యాబినెట్ విస్తరణకు నో ఛాన్స్!



కలవర పెడుతున్న కర్ణాటక రాజకీయాలు

వెనక్కి తగ్గిన సీఎం రేవంత్ రెడ్డి

తాత్కాలికంగా పక్కన పెట్టిన వైనం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కర్ణాటక కాంగ్రెస్ లో విభేదాలు వెలుగుచూసాయి. పదవులు పోయిన సీనియర్ మంత్రులు పార్టీకి రాజీనామా చేయడంతో సంక్షోభం తలెత్తింది.

- మిగతా 3వ పేజీలో

# కోమటిరెడ్డి కొత్త వ్యూహం!



### నల్గొండ ప్రజలు గెలిపిస్తామంటేనే బరిలోకి

తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భయపడుతున్నారా? వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని భావిస్తున్నారా? అందుకే ముందుగా సాకులు వెతుక్కుంటున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆయన చేసిన వ్యాఖ్యలతో ఈ అనుమానాలకు బలం చేకూరుతోంది. నల్గొండ జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. అయితే వచ్చే ఎన్నికల్లో నల్గొండ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని మాట ఇస్తేనే తాను పోటీ చేస్తానని తాజాగా ప్రకటించారు.

లేకుంటే పోటీ నుంచి తప్పుకుంటా

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన ప్రకటన

ఎమోషనల్ బ్లాక్ మెయిల్ అంటున్న ప్రత్యర్థులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

లేదంటే ఎన్నికల బరి నుంచి తప్పుకుంటానంటూ సంచలన ప్రకటన చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాను అసలు ప్రచారానికి రానని.. తన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి మాత్రమే ఓటు వేయాలని ఆయన ప్రజలకు పిలుపునివ్వడం విశేషం.వ్యతిరేకతను అధిగమించేందుకు.. అయితే కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్థానిక రాజకీయ వర్గాల్లో భిన్నమైన చర్చ నడుస్తోంది.

- మిగతా 2వ పేజీలో



## ఇక ఇంటింటికీ ఇంటర్నెట్

రేవంత్ సర్కారు కీలక నిర్ణయం

ప్రభుత్వ ఆఫీసుల్లో టీ-ఫైబర్ సేవలు

ప్రైవేట్ ఇంటర్నెట్ బిల్లులు బంద్

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశం

తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత విస్తరించడంతో పాటు ప్రభుత్వ యంత్రాంగంలో



## కొడాలి నాని, వల్లభనేని వంశీకి షాక్!

స్ట్రాంగ్ హెచ్చరిక జారీ చేసిన జూనియర్ ఎన్టీఆర్

తన విషయంలో రాజకీయం చేస్తే ఊరుకోనని వార్నింగ్

అనవసరంగా తనను బదనం చేశారని ఆవేదన

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీ పై అనేక రకాల వార్తలు వస్తున్నాయి.





## తెలంగాణలో 'క్షుద్ర' రాజకీయం!

ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు క్షుద్ర పూజలు

మాజీ మంత్రి హరీష్ రావు పై టిపిసిసి ప్రెసిడెంట్ హాట్ కామెంట్స్

గట్టిగానే కౌంటర్ ఇస్తున్న భారత రాష్ట్ర సమితి

2లో


## కావేరి వివాదంలో కాంగ్రెస్!

జలాల విడుదల కోసం తమిళనాడు ప్రభుత్వం ఆరాటం

కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు

రెండు రాష్ట్రాల్లో నడుస్తున్న సెంటిమెంటులు

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** కావేరి విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందులు తప్పవా? కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపం అనే పరిస్థితి ఎదుర్కొంటుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.



3లో

## వైసిపిపై బోరుగడ్డ తిరుగుబాటు!

అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యర్థులపై బూతుల పర్వం

ఇప్పుడు పార్టీ డోర్స్ క్లోజ్

తాడేపల్లి కార్యాలయంలోకి రానివ్వని వైనం

## త్రిష చుట్టూ తమిళ రాజకీయం!



కావేరి జలాల వివాదం పక్కదారి

ఉదయనిధి డబుల్ మీనింగ్ కామెంట్స్ పై టీవికే ఆగ్రహం

ఉదయనిధికి హైకోర్టులో ఊరట.. బెయిల్ మంజూరు

ఉదయనిధికి మద్రాస్ హైకోర్టు బెయిల్

2,3లో

## ఇక పట్టబద్రుల సమరం!

తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నికలు

సెమీఫైనల్స్ గా భావిస్తున్న రాజకీయ పార్టీలు

బలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు ప్రయత్నాలు



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. 2034 వరకు తానే



# వైసిపిపై బోరుగడ్డ తిరుగుబాటు!




**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలామంది రెచ్చిపోయేవారు. ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. యూట్యూబ్ ఛానల్ల లో, సోషల్ మీడియాలో నోటికొచ్చినట్టు మాట్లాడుతూ ప్రత్యర్థులపై తిట్ల దండకం అందుకునేవారు. అటువంటి వారిలో బోరుగడ్డ అనిల్ కుమార్ ఒకరు. అయితే ఇప్పుడు అదే బోరుగడ్డ జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్ద సంచలన ఆందోళనకు దిగారు. నాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, అధినేత జగన్మోహన్ రెడ్డి కోసం అందర్నీ బూతులు తిట్టి మైలేజ్ తెచ్చుకున్నారు. ఇప్పుడు అదే తాడేపల్లిలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇంటి ముందు నిరసనకు దిగారు. నమ్మిన నాకే ద్రోహం చేస్తారా అంటూ ఆయన సజ్జల రామకృష్ణారెడ్డి పై ఆవేదన వ్యక్తం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఇరకాటంలో పడినట్లు అయ్యింది.

**పార్టీ కోసం పరితపన..**

గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పని చేశారు బోరుగడ్డ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం, అధినేత జగన్మోహన్ రెడ్డి కోసం రాజకీయ ప్రత్యర్థులను వ్యక్తిగతంగా, పచ్చి బూతులతో తిట్టేవారు. అప్పట్లో స్వేచ్ఛగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చే ఆయనకు.. ఇప్పుడు మాత్రం రానివ్వడం లేదు. ముఖ్యంగా సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కార్యాలయానికి రానివ్వడం లేదు అనేది బోరుగడ్డ ఆరోపణ. తన అనుచరుల ద్వారా తనపై రౌడీ షీటర్ అనే తప్పుడు ముద్ర వేయించి.. పార్టీకి దూరం చేయడానికి కుట్ర పన్నుతున్నారని బోరుగడ్డ అనిల్ ఇప్పుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనపై ఎలాంటి రౌడీషీట్ లేదని ఏకంగా హైకోర్టు స్పష్టం చేస్తుంటే.. వైసీపీ పెద్దలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడుతున్నారు. ఈ విషయంలో తప్పుడుగా ప్రచారం చేస్తున్న వారికి పరువు నష్టం దావా కింద లీగల్ నోటీసులు పంపినట్లు కూడా చెబుతున్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్నప్పుడు పోలీసులు, కోర్టులను సైతం బూరుగడ్డ లెక్క చేయలేదు. కానీ ఇప్పుడు తనపై రౌడీ షీటర్ ముద్ర వేస్తున్నారని ఫీల్ అవుతున్నారు.

## ప్రభుత్వ అండతో..

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బోరుగడ్డ ఏ స్థాయిలో రెచ్చిపోయేవారో తెలియంది కాదు. అప్పట్లో ప్రభుత్వ సహాయం ఆయనకు దండిగా అందేది. ప్రభుత్వ పెద్దల అండదండలు ఉండేవి. కానీ ఇటువంటి వారి నోటి దూకుడుతోనే వైసీపీకి నష్టం జరిగిందని ఆ పార్టీ నాయకత్వం తెలుసుకుంది. అందుకే పూర్తిగా పక్కన పెట్టేసింది. కూటమి వచ్చిన తర్వాత కేసుల మీద కేసులతో బోరుగడ్డ అనిల్ కుమార్ కు అసలు తత్వం బాధపడింది. నోటికి తాళం పడింది కానీ.. తనను ఈ స్థాయిలో నిలబెట్టిన వైసీపీలో మాత్రం ఆయనకు ఆదరణ లేకుండా పోయింది. వైసీపీతోపాటు జగన్మోహన్ రెడ్డిని గుడ్డిగా నమ్ముకుని ఇతరులపై విరుచుకుపడిన బోరుగడ్డ లాంటి వారికి ఇటువంటి గతి రావడంతో ఎవరు జాలి పడటం లేదు కూడా.

# త్రిష చుట్టూ తమిళ రాజకీయం!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:** తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నటి త్రిష చుట్టూ తిరుగుతున్నాయి. విజయ్ నేతృత్వంలోని టి వి కే అధికారంలోకి రాగా.. డీఎంకే కొద్దికాలం పాటు సైలెన్స్ పాటించింది. కానీ ఇటీవల స్వరం పెంచింది. నటి త్రిష ను టార్గెట్ చేసుకొని విమర్శలు చేయడానికి టీవీకే సీరియస్ గా తీసుకుంటోంది. అధికార పార్టీ కావడంతో చర్యలకు ఉపక్రమిస్తుంది. గతంలో త్రిషపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఇద్దరు ఎమ్మెల్యేలను అరెస్టు చేసింది. తాజాగా కావేరి జలాల సమస్యపై తంజావూరులో డీఎంకే నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఈ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

**తంజావూరు సభలో..**

ప్రస్తుతం డీఎంకే పార్టీని నడిపిస్తున్నారు ఉదయనిధి స్టాలిన్. తంజావూరు సభలో ఆయన ప్రసంగిస్తుండగా డీఎంకే కార్యకర్తలు కొందరు ఒక్కసారిగా త్రిష పేరుతో దగ్గరగా నినాదాలు చేశారు. ఆ సమయంలో వారిని వారించాల్సిన ఉదయనిధి డబుల్ మీనింగ్ కామెంట్స్ చేశారు. ఇది వివాదానికి దారితీసింది. మహిళా నటి తో పాటు మహిళా లోకాన్ని అవమానించేలా ఉదయనిధి వ్యవహరించారని మండిపడుతూ టీవీకే నేతలు, కార్యకర్తలు చెన్నైలోని ఉదయనిధి స్టాలిన్ ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. భారీ ఎత్తున ఆందోళనలు నిర్వహించారు.



**స్టాలిన్ ఇంటి ముట్టడి**

ప్రస్తుతం తమిళనాడులో ఉదయనిధి స్టాలిన్ అరెస్టుపై పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. గతంలో ఇవే ఆరోపణలపై ఇద్దరు డిఎంకె ఎమ్మెల్యేల అరెస్టు జరిగిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో టీవీకే ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగింది. మరోవైపు తంజావూరు పోలీస్ స్టేషన్లో ఉదయనిధి స్టాలిన్ పై కేసు నమోదు అయింది. బిఎన్ఎస్ చట్టంలోని ఆరు తీవ్రమైన సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో ఏ క్షణమైనా ఉదయనిధి స్టాలిన్ అరెస్టు ఉంటుంది అనేది తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తున్న మాట.

**ఉదయనిధికి హైకోర్టులో ఊరట.. బెయిల్ మంజూరు**

తమిళనాడు ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈరోజే విడుదల చేయాలని పోలీసులను ఆదేశించింది. అలాగే విచారణకు పూర్తిగా సహకరించాలని ఉదయనిధికి సూచించింది. ముఖ్యమంత్రి విజయ్, సినీ నటి త్రిషకు సంబంధించిన వ్యాఖ్యల ఆరోపణల కేసులో ఈరోజు పోలీసులు ఉదయనిధిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బెయిల్ కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఉదయనిధిని రిమాండ్‌కు పంపే ఆలోచన తమకు లేదని తమిళనాడు పోలీసులు స్పష్టం చేశారు. ఎఫ్ఐఆర్ నమోదైన నేపథ్యంలో మాత్రమే ఆయన్ను విచారిస్తున్నామని తెలిపారు. విచారణ పూర్తైన వెంటనే విడుదల చేస్తామని కూడా వెల్లడించారు.

# కోమటిరెడ్డి కొత్త వ్యూహం!

(మొదటి పేజీ తరువాయి)

ఇది శ్రేణులను ఉత్తేజపరిచే వ్యూహం కాదని.. రాబోయే రోజుల్లో ఎదురయ్యే వ్యతిరేకతను అధిగమించేందుకు ఆయన ఆడుతున్న పొలిటికల్ ఎమోషనల్ గేమ్ అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. నల్గొండ పట్టణంలో తాగునీటి ఎద్దడి, రోడ్ల విస్తరణ, ఉపాధి అవకాశాల కల్పనలో స్థానికంగా వ్యక్తమవుతున్న అసంతృప్తిని డైవర్ట్ చేసేందుకే.. ఇలా సెంటిమెంటు వస్త్రాలను బయటకు వదులుతున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**తరచూ కీలక వ్యాఖ్యలు..**

దశాబ్దాలుగా నల్గొండ జిల్లా రాజకీయాలను శాసించారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలో కూడా మంత్రిగా వ్యవహరించిన చరిత్ర ఆయనది. కానీ ఇటీవల తరచూ కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక ఏళ్లు పనిచేసినప్పటికీ తనకు సొంత ఇల్లు లేదంటున్నారు. ఇతర ఆస్తులు లేవని చెబుతున్నారు. ఇప్పటికీ అద్దె ఇంట్లో ఉంటున్నానని తరచూ చెప్పుకొస్తున్నారు. కేవలం తండ్రి ద్వారా వారసత్వంగా వచ్చిన భూమి తప్ప తనకు ఇంకా ఏమీ లేదని చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆయన కుటుంబం, సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కుటుంబ పరిస్థితులు తెలుసు. వారి ఆర్థిక పరిస్థితులు నల్గొండ ప్రజలకు సుపరిచితం కూడా.

**మరి విడ్డూరం అంటున్న విపక్షాలు..**

అయితే కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీరుపై విపక్షాలు ఇప్పుడు విరుచుకుపడుతున్నాయి. దశాబ్దాలుగా పదవుల్లో ఉండి.. కార్పొరేట్ వ్యాపారాల్లో భాగస్వామ్యులుగా ఉన్న కుటుంబం అది అని ఆరోపిస్తున్నాయి. సొంత ఇల్లు లేదు అని చెప్పడం ప్రజలకు మభ్యపెట్టడమేనని విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు నల్గొండ కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు, వర్గ పోరు కూడా ఈ వ్యాఖ్యలకు కారణం అనే అనుమానాలు ఉన్నాయి. నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నాయకత్వంలో వస్తున్న అసంతృప్తిని దారిలోకి తెచ్చుకోవడానికి, కేడర్ను తన చుట్టూ తిప్పుకోవడానికి పోటీ చేయను అనే బెదిరింపు మంత్రాన్ని కోమటిరెడ్డి ప్రయోగిస్తున్నారని కనిపిస్తోంది. అయితే ఈ ఎమోషనల్ ప్రకటనను సొంత పార్టీ క్యాడర్ నమ్ముతుందా? ప్రజలు విశ్వసిస్తారా? అన్నది చూడాలి.

# ఇక ఇంటింటికీ ఇంటర్నెట్

పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ నల్లా నీరు ఇస్తున్న క్రమంలోనే ఇంటర్నెట్ సౌకర్యం కూడా కల్పించాలని భావించారు. ఈ మేరకు చాలా మేరకు కేబుల్ కూడా వేశారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనిని పూర్తి చేయాలని భావిస్తోంది. రాష్ట్రఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సచివాలయంలో ప్రభుత్వ ఇంటర్నెట్ విభాగమైన టీ-ఫైబర్ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో డిజిటల్ విప్లవాన్ని వేగవంతం చేయడంలో టీ-ఫైబర్ పాత్ర అత్యంత కీలకమని, అన్ని ప్రభుత్వ విభాగాలు ఒకే నెట్‌వర్క్ పరిధిలోకి రావడం వల్ల పాలన మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి తప్పనిసరిగా కేవలం టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు

**ప్రైవేట్ ఇంటర్నెట్‌కు స్వస్తి ..:** ప్రభుత్వ ఖర్చులను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా సెప్టెంబర్ 1 తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో వినియోగించే ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలకు ఎలాంటి బిల్లులు చెల్లించవద్దని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రస్తుతం వివిధ శాఖలు ఉపయోగిస్తున్న టీ-స్వాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీ-ఫైబర్‌కు బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నిర్ణీత గడువులోగా ప్రతీ ప్రభుత్వ ఆఫీసుకు కనెక్టివిటీ కల్పించడం ద్వారా డిజిటల్ పాలనను ఒకే వేదికపైకి తీసుకురావచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టుకు ప్రారంభ దశ నుంచే పూర్తి స్థాయి టీ-ఫైబర్ సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు "ఇంటింటికి ఇంటర్నెట్" కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.

# తెలంగాణలో జెన్ జీ తుస్!

(మొదటి పేజీ తరువాయి)

అయితే తెలంగాణలో అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న భారత రాష్ట్ర సమితి ఈ ఉద్యమాన్ని ఉపయోగించుకోవాలని చూసింది. జెన్ జీ ఓటర్లను కాంగ్రెస్ కు వ్యతిరేకంగా రోడ్లపైకి తేవడానికి కేటీఆర్ చాలా ప్రయత్నాలు చేశారు. ఎన్నెన్నో ప్రకటనలు చేశారు. కానీ అవి ఏది వర్కౌట్ కాలేదు.

**కేటీఆర్ పదేపదే రెచ్చగొట్టిన..**

సీఎం రేవంత్ రెడ్డి ఉపయోగించిన క్రిమినల్ వేస్ట్ అనే పదాన్ని కేటీఆర్ చాలా చాకచక్యంగా పట్టుకున్నారు. రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతను క్రిమినల్ వేస్ట్ అని అవమానించారంటూ.. ఆ పదాన్ని యువతకు ఆపాదించి వారిలో ఆగ్రహ జ్వాలలు రగిలించేందుకు పదేపదే ప్రయత్నం చేశారు. ప్రెస్ మీట్ లు పెట్టి తీవ్రస్థాయిలో ప్రచారం చేశారు. కేటీఆర్ అంత గట్టిగా ప్రయత్నాలు చేసినా యువత నుంచి కానీ.. సామాజిక మాధ్యమాల నుంచి కానీ అసలు స్పందన కరువైంది. సీఎం రేవంత్ అన్న మాటను తమకు అన్వయించుకోవడానికి తెలంగాణ యువత పెద్దగా ఆసక్తి చూపలేదు. కేవలం స్కిల్స్ లేని యువత, ఇంజనీరింగ్ విద్యార్థుల గురించి అలా మాట్లాడారు రేవంత్. అందుకే వాటిని తమకు ఆపాదించుకోవడానికి తెలంగాణ విద్యార్థులు ముందుకు రాలేదు. ఫలితంగా కేటీఆర్ ఆశించిన మాదిరిగా అక్కడ తిరుగుబాటు రాలేదు. పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ధర్నాలు, ఉద్యమాలు చేయలేదు.

**గత తప్పిదాలతో..**

దేశంలో ఇతర రాష్ట్రాలకు విరుద్ధంగా ఉంది తెలంగాణలో పరిస్థితి. జార్ఖండ్ వంటి రాష్ట్రంలో విద్యార్థులు భారీ ఎత్తున రోడ్లపైకి వచ్చి వినూత్న నిరసనలు తెలుపుతున్నారు. అక్కడ పరీక్షకు సంబంధించిన లీకేజీ వ్యవహారంలో మిత్రపక్షాల పిలుపునకు స్పందించారు విద్యార్థులు. కానీ తెలంగాణలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. భారత రాష్ట్ర సమితి తమకు రెచ్చగొడుతోందన్న అసలు వాస్తవం తెలంగాణ యువతకు తెలుసు. ఎందుకంటే భారత రాష్ట్ర సమితి తో పాటు కేటీఆర్ పట్ల పాత అసంతృప్తి ఉంది యువతలో. గడిచిన పదేళ్ల భారత రాష్ట్ర సమితి పాలనలో వరుసగా పేపర్ లీకేజీ అంశాలు, గ్రూప్ పరీక్షల రద్దు, యాళ్ల తరబడి పడని నోటిఫికేషన్ ల వల్ల యువత తీవ్రంగా నష్టపోయారు. నాడు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతను పట్టించుకోలేదన్న విమర్శ గులాబీ పార్టీపై ఉంది. ఇప్పుడు అదే అంశాన్ని పట్టుకొని రాజకీయం చేస్తామంటే అక్కడే యువత పట్టించుకోవడం లేదు.

**నమ్మకం లేక..**

తెలంగాణ యువత ఎక్కువగా ప్రత్యేక రాష్ట్ర సెంటిమెంటును గౌరవించారు. కెసిఆర్ తో పాటు కేటీఆర్ మాటలను నమ్మారు. కానీ పదేళ్ల గులాబీ పార్టీ పాలనలో అసలు విషయం తెలిసిపోయింది. పదేళ్ల గులాబీ పార్టీ పాలనతో పోల్చితే రెండున్నర సంవత్సరాల రేవంత్ పాలనలో.. ఉద్యోగ నియామకాలు జరిగాయి. మెగా డీఎస్సీ, గ్రూప్ పరీక్షల నియామకాల వేగం, ఇచ్చిన నోటిఫికేషన్ భర్తీ ప్రక్రియను గమనిస్తున్న యువత.. ఇలాంటి రాజకీయ రెచ్చగొట్టే వ్యవహారాలకు లొంగి ప్రసక్తి లేదు. కేవలం ప్రతిపక్షం కొన్ని పదాలను పట్టుకుని.. తమ ద్వారా రాజకీయం చేయాలనుకునే ప్రయత్నాన్ని ఆదిలోనే పసిగట్టింది తెలంగాణ యువత. అందుకే కేటీఆర్ పాచికలు పారలేదు.

# తెలంగాణలో 'క్షుద్ర' రాజకీయం!

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: ఎక్కడైనా రాజకీయాల్లో విమర్శలు సహజం. అవి సహేతుకంగా ఉండాలి. కానీ తెలంగాణలో మాత్రం పరిస్థితి చేయి దాటుతోంది. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి నేతల మధ్య జరుగుతున్న వార్ పతాక స్థాయిలోకి చేరుతోంది. చివరకు క్షుద్ర పూజల వరకు వెళ్ళింది. గులాబీ పార్టీ ట్రబుల్ షూటర్, మాజీ మంత్రి హరీష్ రావు పై తెలంగాణ పిసిసి ప్రెసిడెంట్ ఎంపీ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ బీర్ఎస్ అధికారంలోకి వచ్చేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం హరీష్ రావు తాంత్రిక, క్షుద్ర పూజలకు పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. ఏకంగా ప్రత్యేకంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ఆరోపణలు చేశారు.

**అంతా ఓపెన్..:** టిపిసిసి ప్రెసిడెంట్ సాధారణంగానే మాట్లాడతారు. కానీ హరీష్ రావు విషయంలో ఎందుకో ఆయన బ్లాస్ట్ అయ్యారు. హరీష్ రావును నేరుగా పాపులర్ మూవీ అరుంధతిలోని పశుపతి పాత్రతో పోల్చారు. పశుపతి లాగా హరీష్ రావు క్షుద్ర పూజలు చేస్తున్నారని.. ఇందులో 100% నిజం ఉందని.. ఆయన ఏ ప్రాంతానికి వెళ్లారు.. ఏయే తేదీల్లో క్షుద్ర పూజలు చేశారో తమ వద్ద పక్క ఆధారాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. దమ్ముంటే ఆయన ఆ తేదీల్లో ఎక్కడున్నారో బయట పెట్టాలి అంటూ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు భారత రాష్ట్ర సమితి నేతలు ఇటువంటి కుట్రలకు దిగుతున్నారంటూ ఆయన ఆరోపించారు.

**ఖండించిన బీఆర్ఎస్..:** కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ తరహా ఆరోపణలు రావడంతో భారత రాష్ట్ర సమితి స్పందించింది. ఈ వ్యాఖ్యలను ఖండించింది. హరీష్ రావు కర్ణాటకలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన మూకాంబిక అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు చేశారని.. దానిని కాంగ్రెస్ నేతలు క్షుద్ర పూజలు అంటూ దుష్ప్రచారం చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని భారత రాష్ట్ర సమితి నేత దాసోజు శ్రవణ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. పవిత్రమైన మూకాంబికా దేవి క్షేత్రాన్ని, హిందూ దేవతలను, సంప్రదాయాలను కాంగ్రెస్ నేతలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం కించపరుస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ క్షుద్ర డ్రామాలు ఆడుతున్నారంటూ మండిపడ్డారు. మొత్తానికి అయితే తెలంగాణలో ఇప్పుడు ఈ క్షుద్ర పూజల అంశం హాట్ టాపిక్ అయ్యింది.

# చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం

### ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం

### ఇరాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం.

# క్యాబినెట్ విస్తరణకు నో ఛాన్స్!



నష్ట నివారణ కోసం డీకే శివకుమార్ శ్రమిస్తున్నారు. అసంతృప్తి తుఫానును చల్లార్చేందుకు నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ల తాయిలాలు అంటూ పెద్ద కసరత్తు చేస్తున్నారు. అయితే ఇది ఒక విధంగా తెలంగాణ సీఎం రేవంత్ కు గుణపాఠం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్న తరుణంలో.. కర్ణాటకను ఒక గుణపాఠంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ అంశాన్ని తాత్కాలికంగా పక్కన పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది.

**కర్ణాటకలో తిరుగుబాటు..**

కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవి మార్పు జరిగింది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్ వచ్చారు. అయితే క్యాబినెట్లో 20 మందిని తీసుకున్నారు. కానీ పదవులు దక్కని సీనియర్లు రాజీనామా బాట పట్టారు. దీంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు డీకే శివకుమార్ శ్రమిస్తున్నారు. అయితే కర్ణాటకలో పరిస్థితి వేరు. అక్కడ ముఖ్యమంత్రి మారడంతోనే కొత్త టీమును ఎంపిక చేశారు. కానీ తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పు లేదు. కేవలం ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భక్తితో పాటు కొత్తవారికి అవకాశం ఇవ్వాలి. ఇది అత్యంత సాహసమైన పని. ఎందుకంటే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటుతోంది. క్యాబినెట్లో ఒక్క పదవి మాత్రమే ఖాళీగా ఉంది. ఆ ఒక్క దానికోసం ఉమ్మడి జిల్లాల వారీగా సామాజిక సమీకరణల ప్రాతిపదికన డజన్ల కొద్దీ ఆశావహులు పోటీ పడుతున్నారు. దీనిని భర్తీ చేయడం కత్తి మీద సాము.

**తప్పకుండా అసంతృప్తి..**

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న కొంతమంది మంత్రులను తొలగిస్తారు అన్న ఊహాగానాలు ఉన్నాయి. అదే జరిగితే ఊహించని రాజకీయ సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉంది. పదవులు కోల్పోయిన మంత్రులు ఊరికే ఉండరు. తప్పకుండా అసంతృప్తితో రగిలిపోతారు. పోనీ ఒకటి రెండు పదవులు భర్తీ చేసినా.. మిగతా పదుల సంఖ్యలో సీనియర్లు అసంతృప్తికి గురవుతారు. కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోతే అభద్రతా భావానికి లోనవుతారు. అసమ్మతి పెరిగి పరోక్షంగా పార్టీలో క్రమశిక్షణకు చేటు కలగక మానదు.

**రేవంత్ అప్రమత్తం..**

కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో తలెత్తిన పరిణామాలతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తం అయ్యారు. అనవసరంగా క్యాబినెట్ విస్తరణ జోలికి పోకూడదు అని ఒక నిర్ణయానికి వచ్చారు. విస్తరణకు వెళ్లిన మరుక్షణం పార్టీలో విభేదాలు తలెత్తడం ఖాయం. పెద్ద ఎత్తున అసంతృప్తి జ్వాల ఎగసిపడడం తప్పకుండా జరుగుతుంది. ఇప్పుడున్న ఖాళీలను భర్తీ చేయకపోతే వచ్చే నష్టం కంటే.. భర్తీ చేసి పార్టీలో అంతర్గత పోరును కొనితెచ్చుకుంటే జరిగే నష్టమే ఎక్కువ. అందుకే తెలంగాణలో క్యాబినెట్ విస్తరణ పర్వం తాత్కాలికంగా మూలన పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## మరో బాదుడుకు సిద్ధం అవుతున్న ట్రంప్

### హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు

వాషింగ్టన్: వలసలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కారు మరో వీసా ఫీజును తెరపైకి తెచ్చింది. బడా కార్పొరేషన్ల హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్ల రెన్యువల్స్‌పై అదనపు ఫీజు విధించేలా ప్రతిపాదనలను సిద్ధం చేస్తుంది. ఈ దిశగా 9-11 రెస్పాన్స్ అండ్ బయోమెట్రిక్ ఎంట్రీ-ఎగ్జిట్ ఫీజును వీసా రెన్యూవల్స్‌కు వర్తించేలా రూపొందించిన నిబంధనలు తుది రూల్ మేకింగ్ దశకు చేరుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది అమల్లోకి వస్తే కంపెనీలకు హెచ్-1బీ వీసాదారులను కొనసాగించడం మరింత భారంగా మారుతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. సగానికి పైగా హెచ్-1బీ వీసాదారులు, ఎల్-1వీ వీసాదారులు ఉన్న అమెరికన్ కంపెనీలపై ఈ అదనపు ఫీజును విధించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ, కార్మిక శాఖ, విదేశాంగ శాఖ కసరత్తు చేస్తున్నాయి. ప్రస్తుతం ఇలాంటి బడా సంస్థలు కొత్త విదేశీ వర్కర్లను స్పాన్సర్ చేసే సమయంలో హెచ్-1బీ, ఎల్-1 పిటిషన్లపై అదనంగా 4 వేల డాలర్ల ఫీజును చెల్లిస్తున్నాయి. ఇకపై విదేశీ ఉద్యోగిని కొనసాగించేందుకు చేసే రెన్యూవల్స్ విషయంలోనూ ట్రంప్ సర్కారు అదనపు ఫీజు విధించే అవకాశం ఉంది. అమెరికా పౌరసత్వ, వలస సేవల శాఖ లెక్కల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసే హెచ్-1బీ అనుమతుల్లో అధిక శాతం రెన్యువల్స్‌కు సంబంధించినవే. 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 4.06 లక్షల హెచ్-1బీ అప్లికేషన్లను ఆమోదించగా వాటిల్లో 71 శాతం రెన్యూవల్స్‌కు సంబంధించినవేనని తేలింది.

## కావేరి వివాదంలో కాంగ్రెస్!



(మొదటి పేజీ తరువాయి)

దక్షిణ భారతదేశంలో దశాబ్దాలుగా కొనసాగుతోంది కావేరీ జలాల వివాదం. ఇప్పుడు మరోసారి తీవ్రతరం అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అయితే ఇది కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య సరిహద్దు తగాదాకా మాత్రమే కాదు. కాంగ్రెస్ పార్టీ ఉనికికి, రాజకీయ వ్యూహాలకు పెద్ద పరీక్షగా మారింది. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వంలో కాంగ్రెస్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ రెండు రాష్ట్రాల సెంటిమెంట్ల మధ్య ఇప్పుడు కాంగ్రెస్ నలిగిపోతోంది. కావేరి వాటాల విషయంలో ఏ చిన్న పొరపాటు జరిగిన కాంగ్రెస్ ఇరువైపులా భారీ రాజకీయం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

**రెగ్యులేషన్ కమిటీ ఆదేశాలతో..**

ఇటీవల కావేరి రివర్ రెగ్యులేషన్ కమిటీ కీలక ఆదేశాలు ఇచ్చింది. తమిళనాడుకు రోజుకు 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఆదేశించింది. దీంతో కర్ణాటకలో నిరసనలు వ్యక్తమయ్యాయి. వర్షాభావం వల్ల తమ జలాశయాల్లోనే తగినంత నీరు చేరలేదని.. తాము నీటిని విడుదల చేయలేమని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ తేల్చి చెప్పారు. అయితే పరిస్థితిని సర్దుబాటు చేసేందుకు తమిళనాడు సీఎం విజయ్ బెంగళూరు వచ్చి శివకుమార్తో చర్చలు జరపాలని భావించారు. కానీ కర్ణాటకలో కన్నడ సంఘాలు, విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత, అభ్యంతరాలు రావడంతో విజయ్ తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. బెంగళూరు రావద్దు అని డీకే శివకుమార్ స్వయంగా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

**దశాబ్దాల వివాదం..**

కావేరి జలాల వివాదం ఈనాటిది కాదు. దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. తమిళనాడు రాజకీయాల్లో అత్యంత సున్నితమైన సెంటిమెంట్ అంశం కూడా. ఇక్కడ తమిళ రైతుల ప్రయోజనాలను కాపాడడంలో ఏమాత్రం వెనుకడుగు వేసినా.. కొత్తగా అధికారంలోకి వచ్చిన విజయ్ ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందుకే దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమయింది విజయ్ సర్కార్. సుప్రీంకోర్టును ఆశ్రయించనుంది. విజయ్ క్యాబినెట్లో కీలక మంత్రులు డీకే శివకుమార్ వైఖరిని తప్పుపడుతున్నారు. శివకుమార్ కాంగ్రెస్ నాయకత్వం కంటే ప్రతిపక్ష డిఎంకె మాటలకి ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారని.. తమ రాష్ట్ర హక్కులను హరిస్తున్నారంటూ హాట్ కామెంట్స్ చేశారు. ఒకవేళ కావేరి నీళ్ల విషయంలో కర్ణాటక మొండి వైఖరి వేడకపోతే.. తమిళనాడులోని కాంగ్రెస్ పొత్తు పై విజయ్ తీవ్రమైన నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని ప్రచారం నడుస్తోంది.

**కర్ణాటకలో అభ్యంతరాలు..**

మరోవైపు కర్ణాటకలో అధికార కాంగ్రెస్ ఈ విషయంలో తీవ్ర తర్జన భర్జన పడుతోంది. స్థానికంగా కన్నడ రైతులు, బిజెపి, జెడిఎస్ వంటి ప్రతిపక్షాల నుంచి డీకే శివకుమార్ తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. తమిళనాడుకు నీరు విడుదల చేస్తే కర్ణాటకలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందనే భయం వారిని వెంటాడుతోంది. అయితే తమిళనాడులో భాగస్వామ్య ప్రభుత్వాన్ని కాపాడుకోవడం, కర్ణాటకలో సొంత ప్రభుత్వాన్ని రక్షించుకోవడం అనే ధర్మ సంకటంలో కాంగ్రెస్ హై కమాండ్ ఉంది. మరి ఎలా ముందడుగు వేస్తుందో చూడాలి.

# ఇక పట్టభద్రుల సమరం!

ముఖ్యమంత్రి అంటూ తేల్చి చెబుతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. వచ్చే ఎన్నికల్లో గెలిచేది తామే అంటూ మరోవైపు భారత రాష్ట్ర సమితి ధీమాగా చెబుతోంది. ఊహించని విధంగా ప్రజలు తమను పట్టం కడతారని భారతీయ జనతా పార్టీ అంచనా వేస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో గ్రేటర్ ఎన్నికలు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సవాల్ గా మారుతున్నాయి. సెమీఫైనల్స్ గా భావిస్తున్న రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. అయితే అన్నింటికీ మించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తే ఆ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉంది. అందుకే శరవేగంగా పావులు కదుపుతున్నాయి రాజకీయ పార్టీలు. బలమైన అభ్యర్థులను బరిలో దించి విజయాన్ని సొంతం చేసుకోవాలని చూస్తున్నాయి.

**మార్చిలో రెండు స్థానాలు ఖాళీ..**

వచ్చే ఏడాది మార్చిలో రెండు స్థానాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్... వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. సాధారణంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అంటే దాదాపు 6 నెలల ముందే సన్నాహాలు ప్రారంభించాలి. అప్పటికప్పుడు పట్టభద్రుల ఓట్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. సాధారణ ఎన్నికలతో పోల్చుకుంటే రాజకీయ పార్టీలకు కష్టంతో కూడుకున్న పని. అందుకే ఎప్పటి నుంచే అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టాయి రాజకీయ పార్టీలు. సుమారు 14 లక్షల మంది పట్టభద్రులు తీర్పు ఇచ్చే ఎన్నికలు.. ప్రధాన పార్టీల మధ్య మినీ మహాసంగ్రామం గా మరణం ఉన్నాయి. అధికారంలోకి రావాలనుకుంటున్న మూడు ప్రధాన పార్టీలు వీటిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఖరీదైన ఎన్నికలుగా మారనున్నాయి.

**కాంగ్రెస్ లో ఆశావాహులు అధికం..**

అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావహుల సంఖ్య అధికంగా ఉంది. హైదరాబాద్- రంగారెడ్డి- మహబూబ్నగర్ స్థానం నుంచి టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ పిఆర్టియు వ్యవస్థాపక అధ్యక్షుడు, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మరో నేత గౌరీ సతీష్ తదితరులు పోటీపడుతున్నారు. వరంగల్- నల్గొండ- ఖమ్మం స్థానం నుంచి టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, విజయ డైరీ మాజీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రేసులో ఉన్నారు.

**బీఆర్ఎస్ నుంచి సైతం**

మరోవైపు హైదరాబాద్ - రంగారెడ్డి- మహబూబ్నగర్ పట్టభద్రుల సిట్టింగ్ ఎమ్మెల్సీ వాణి దేవి ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అందుకే భారత రాష్ట్ర సమితి సరైన అభ్యర్థి కోసం అన్వేషిస్తుంది. ఈ స్థానం నుంచి ఐఆర్ఎస్ అధికారి ఒకరిని పోటీ చేయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు శాప్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, పార్టీ సీనియర్ నేత ఆంజనేయ గౌడ్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది. వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానం నుంచి గతంలో పోటీ చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డినే మళ్లీ రంగంలోకి దించే అవకాశం ఉంది. ఇక భారతీయ జనతా పార్టీ సైతం సరైన అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తున్నట్లు సమాచారం. మొత్తానికైతే మరో ఆరు నెలలు తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందడి కొనసాగనుంది.

## కొడాలి నాని, వల్లభనేని వంశీకి షాక్!

ఆయన త్వరలో కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ఒక ప్రచారం జరిగింది. దానిని ఖండించారు జూనియర్ ఎన్టీఆర్. అయితే ఇప్పటికే తెలుగుదేశం పార్టీ రూపంలో ఆయనకు ఒక అవకాశం ఉంది. ఆ పార్టీని కాదని కొత్త పార్టీ ఏర్పాటు చేస్తే వచ్చే ఇబ్బందికర పరిస్థితులు తెలుసు. అందుకే ఆ ప్రచారాన్ని ఆయన ఖండించినట్లు తెలుస్తోంది. అయితే తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో జూనియర్ ఎన్టీఆర్ పట్ల భిన్న వైఖరి ఉంది. మొన్నటి వరకు ఒక ఎత్తు అన్నట్టు ఉండేది. కానీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ పేరు పెద్దగా వినిపించడం లేదు. దానికి కారణం ఇద్దరు నేతల వైఖరి అని జూనియర్ ఎన్టీఆర్ ఆగ్రహం గా ఉన్నట్లు తెలుస్తోంది.

**ఆ సమయంలో తారక్ పేరు..**

2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉండేది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదివరకు ఎన్నడూ లేని ఇబ్బందులను ఆ పార్టీ ఎదుర్కొంది. ఆ సమయంలోనే తరచు జూనియర్ ఎన్టీఆర్ పేరు వినిపించేది. జూనియర్ ఎన్టీఆర్ను పార్టీలోకి తెచ్చి నాయకత్వ బాధ్యతలు ఇవ్వాలన్న డిమాండ్ వినిపించేది. అదే సమయంలో వైసీపీలో ఉండే కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ సైతం ఇదే స్లోగన్ ఇచ్చేవారు. తెలుగుదేశం పార్టీలో జూనియర్ ఎన్టీఆర్ ను తొక్కేశారు అంటూ చెప్పుకొచ్చేవారు. అదే సమయంలో వైసీపీకి జూనియర్ ఎన్టీఆర్ అనుకూలమన్న సంకేతాలు కూడా వినిపించారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లోకి జూనియర్ ఎన్టీఆర్ పట్ల ఒక నెగిటివ్ భావన వెళ్ళింది. ఇప్పుడు అదే భావనతో జూనియర్ ఎన్టీఆర్ సతమతం అవుతున్నారు. దీనికి కారణం కొడాలి నాని, వల్లభనేని వంశీ అని ఆరోపిస్తున్నారు. అందుకే వారిద్దరిని కట్టడి చేసినట్లు ప్రచారం నడుస్తోంది.

**తెలుగుదేశం పార్టీ ఉండగా..**

తప్పకుండా జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఇప్పటికే తన తాతస్థాపించిన తెలుగుదేశం పార్టీ ఉంది. గత నాలుగు దశాబ్దాలుగా పడిలేచిన కెరటంలా ముందుకు సాగుతోంది. ఆ పార్టీ ఉండగా జూనియర్ ఎన్టీఆర్ సొంత పార్టీ ఏర్పాటు చేసిన పెద్దగా వర్కౌట్ కాదు. అలాగని సొంత పార్టీతో కలిసేందుకు ఉన్న అనుకూల వాతావరణాన్ని కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ చెడగొట్టారు అనేది ఒక విమర్శ. అయితే ఇకనుంచి తన విషయంలో రాజకీయాలు చేయవద్దని ఆ ఇద్దరినీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారట జూనియర్ ఎన్టీఆర్. ఇక టిడిపి పై విమర్శలు చేసే క్రమంలో తన పేరును వాడితే ఊరుకునేది లేదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఆ ఇద్దరు నేతలు వెనుక జూనియర్ ఎన్టీఆర్ తో పాటు ఆయన తండ్రి హరికృష్ణ ఉండేవారు. వారే చంద్రబాబు నాయకత్వాన్ని వ్యతిరేకించారు. ఈ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్ పేరును యదేచ్ఛగా వాడుకున్నారు.

## ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

### బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే



పాట్నా,ఆగస్ట్4: బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిసక్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్లా అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు. ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు. తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు. ఒక ఎమ్మెల్యే సీటు కంటే, దేశంలో కొద్దినెలలుగా చోటుచేసుకుంటున్న పరిణామాల ప్రభావం ఓటర్లమీద ఏ స్థాయిలో ఉన్నదో, బిహార్ ఓటర్లు ప్రత్యామ్నాయం గురించి చూస్తున్నదీ లేనిదీ తేల్చుకోవాలనుకొని ఉంటారు. అగ్రకులాలతో పాటు, యాదవులు, ముస్లింలు, దళితులు, ఎంబీసీ, ఈబీసీ ఓటర్లు సైతం ప్రశాంత్‌కిశోర్‌కు ఓటుచేయడం వల్లనే 20వేల మెజారిటీ సాధ్యపడిందని విశ్లేషకుల అభిప్రాయం. సర్వసాధారణంగా ఉపఎన్నికల్లో అధికారపార్టీయే విజయాలు సాధిస్తుంది. కానీ, బిహార్ పరిస్థితి వేరు. శాసనసభ ఎన్నికల పోరుకు సారథ్యం వహించి, కూటమిని గెలిపించి, అనేక నాటకీయ పరిణామాల మధ్య అనతికాలంలోనే నితీశ్‌కుమార్ తప్పుకున్నారు. అనూహ్యంగా తెరమీదకు వచ్చిన తొలి బీజేపీ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి మీద రాష్ట్ర ప్రజల తొలి తీర్పు ఇది అని పీకే పార్టీ ఆరోపిస్తోంది. బిహార్‌తో పాటు, తన ఏలుబడిలో ఉన్న మధ్యప్రదేశ్‌లోనూ మరో స్థానాన్ని కోల్పోయిన బీజేపీకి, మోదీ స్వరాష్ట్రం గుజరాత్ ఒక్కటే ఉపశమనాన్ని ఇచ్చింది. ఇదంతా ఒక్ ఎత్తయితే బీహార్‌లో ప్రశాంత్ కిశోర్ రాజకీయ ప్రస్థానానికి పునాది పడిందని చెప్పుకోవాలి. ఈ ఒక్కసీటుతో పికె ఇక దూకుడు ప్రదర్శించే అవకాశం ఉంది. బిజెపి, ఆర్జెడి, నితీశ్ పార్టీలో ఉన్న అసంతృప్తిని తనకు అనుకూలంగా మలచుకునే సత్తా పికెకు ఉంది. రానున్న రోజుల్లో అక్కడ పికె ప్రభావం పెరిగినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు.




**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జెన్ జీ యువత కేంద్రంగా రాజకీయ పరిస్థితులు మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జనసేన పార్టీని సైతం అదే ఆధునిక స్థాయిలో తీర్చిదిద్దాలని పవన్ గట్టిగా భావిస్తున్నారు. కేవలం పాత పద్ధతుల్లో కాకుండా మారుతున్న టెక్నాలజీ, సోషల్ మీడియా, సరికొత్త ఆలోచన విధానాలకు అనుగుణంగా పార్టీ యంత్రాంగాన్ని మార్పులు చేస్తున్నారు.**

ఇందులో భాగంగానే రాష్ట్ర అధికార ప్రతినిధుల కమిటీని రద్దు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 26 మంది నాయకులను వారి బాధ్యతల నుంచి తప్పించారు. నూతన నియామకాలు పూర్తి అయ్యే వరకు టీవీ డిబేట్లు, మీడియా సమావేశాలలో ఎవరూ పాల్గొనవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీ సంస్థాగత ప్రక్షాళన దిశగా ఈ నిర్ణయం చాలా కీలకమైన అడుగుగా రాజకీయ వర్గాలలో చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈ సమూల మార్పులు చేపడుతున్నారు. ఇప్పటికే ప్రకాశం అలాగే నెల్లూరు జిల్లాల కమిటీలను రద్దు చేసిన అధినాయకత్వం, పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా కొత్త కమిటీల బాధ్యతలను క్షేత్రస్థాయి క్యాడర్ కు అప్పగిస్తోంది. ఈ వరుస నిర్ణయాల కొనసాగింపుగానే ఇప్పుడు రాష్ట్రస్థాయి అధికార ప్రతినిధుల కమిటీని పూర్తిగా రద్దు చేయడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేనకు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 మంది అధికార ప్రతినిధుల బాధ్యతలను హైకమాండ్ ఉపసంహరించుకుంది. కొత్త కమిటీల నియామకం జరిగే వరకు మీడియా ముందుకు వచ్చి మాట్లాడకూడదని కఠిన నిబంధనలు పెట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి పార్టీని పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయడమే ఈ ప్రక్షాళన ముఖ్య ఉద్దేశం. క్షేత్రస్థాయి నుంచి నాయకులను చురుగ్గా ఉంచడానికి ఈ కఠినమైన నిర్ణయాలు ఎంతగానో

## జెన్ జీ టచ్ లో జనసేన

ఉపయోగపడతాయని పార్టీ భావిస్తోంది.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి యువతకు ఎప్పుడూ పెద్దపీట వేస్తూ వస్తున్నారు పవన్ కళ్యాణ్. అయితే ప్రస్తుత జెన్ జీ ట్రెండ్‌కి తగినట్లుగా పోరాటాలకు సిద్ధంగా ఉండే నాయకత్వాన్ని తయారు చేయాలని కోరుకుంటున్నారు. కొత్త తరపు గొంతుక పార్టీలో స్పష్టంగా వినిపించాలనే లక్ష్యంతో ఈసారి మరింత ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పూర్తిగా ప్రక్షాళన చేసే పనిలో పడ్డ ఆయన కొత్త కమిటీల నియామకం పై సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. ఈసారి కేవలం రాజకీయ నాయకులే కాకుండా చదువుకున్న విద్యాధికులతో పాటు ఐటీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. అన్ని సామాజిక వర్గాల వారికి తగిన స్థానం కల్పించడం ద్వారా ప్రజల్లోకి బలమైన సంకేతాలు పంపాలని చూస్తున్నారు. వచ్చే నెలలో ఈ కొత్త కమిటీల పూర్తి జాబితాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా పార్టీ భవిష్యత్తును మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అడుగులు పడుతున్నాయి.దేశ రాజకీయాలను ఇటీవల కాలంలో జెన్ జీ తరహా ఉద్యమాలు ఒక కుదుపు కుదిపేశాయి. ఆ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీలో యువతతో పాటు చదువుకున్న టెక్కీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలని సమాచారం అందుతోంది. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన నిపుణులు, సామాజిక అంశాలపై పూర్తి అవగాహన ఉన్న యువ నాయకులను ప్రోత్సహించి కీలక బాధ్యతలు అప్పగించాలని ఆలోచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం ఇస్తూ సామాజిక సమీకరణాలను సమతుల్యం చేయడమే ఈ కొత్త కమిటీల ప్రత్యేకతగా నిలవనుంది. కేవలం సాంప్రదాయ ధోరణులకు పరిమితం కాకుండా నేటి డిజిటల్ యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారు. ఈ ఆధునిక విధానం ద్వారా యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులు అవుతారని, రాబోయే ఎన్నికలలో ఇది పార్టీ విజయానికి ప్రధాన భూమిక పోషిస్తుందని అంతా భావిస్తున్నారు.మార్పు అనేది ఎప్పుడూ ఒక మంచి పరిణామం అని నమ్మే పవన్ కళ్యాణ్, జనసేన పార్టీలో చేస్తున్న ఈ ప్రక్షాళన భవిష్యత్తు రాజకీయాలకు ఒక దిక్సూచి కానుంది. టెక్నాలజీ యుగంలో దూసుకుపోతున్న నేటి తరానికి తగినట్లుగా పార్టీ యంత్రాంగాన్ని సంస్కరించడం ద్వారా సమాజంలో సరికొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలుకుతున్నారు. అనుభవజ్ఞులైన సీనియర్ల మార్గదర్శకత్వంలోనే ఉంటూనే, నిర్ణయాలు తీసుకునే అధికారంలో యువతకు పెద్దపీట వేయడం ఈ కొత్త కమిటీల ప్రధాన ఉద్దేశం. రాబోయే కాలంలో జరగబోయే ప్రతి ఎన్నికను సవాల్‌గా తీసుకుని కూటమి ప్రభుత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని జనసేన శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి. త్వరలో ప్రకటించబోయే కొత్త రాష్ట్ర కమిటీ జాబితా రాజకీయ వర్గాలలో పెను మార్పులకు కారణం కానుంది. పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ సాహసోపేతమైన నిర్ణయాలు పార్టీని ఏ విధంగా విజయతీరాలకు చేర్చుతాయనేది వేచి చూడాలి. ఏది ఏమైనా ఈ నిర్ణయం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మేల్కోవాల్సిన సమయం వచ్చింది. ఇక్కడ బిజెపి అంటే మోడీ, అమిత్ షా మాత్రమే అని చెప్పుకోవాలి. ఎందుకంటే అధకారంలోనూ, పార్టీలోనూ ఈ ఇద్దరిదే పెత్తనం కనుక వీరిద్దరు మేల్కొంటే బిజెపి మేల్కొన్నట్లుగానే చూడాలి. ఎందుకంటే బిజెపి పాలనలో ప్రజల పట్ల మెల్లగా వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. వీటిని ఆ ఇద్దరు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది.**



ఉప ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాల్లో బిజెపి కేవలం గుజరాత్‌లో ఒక్కసీటు మాత్రమే గెల్చుకోలిగింది. బీహార్, మధ్యప్రదేశ్‌లలో అధికారంలో ఉన్నా, అక్కడ గెలవలేదు. సాధారణంగా అధికారంలో ఉన్నచోట ఉప ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులే గెలుస్తారు. కానీ అనూహ్యంగా బిజెపి పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకత కనబర్చారు. మొన్నటికి మొన్న నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు గళమెత్తారు. విద్యార్థుల పార్లమెంటు ముట్టడి గర్జనకు విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే చేయక

# బిజెపి ఆత్మపరిశీలనకు ఇదే సమయం!

తప్పని పరిస్థితి వచ్చింది. ఇది తమ ఎత్తుగడే అని బిజెపి నేతలు సమర్థించుకున్నా అంతిమంగా విజయం విద్యార్థుల వైపే ఉంది. తాము ఎన్నుకున్న ప్రభుత్వాలే తమ భవిష్యత్తును నట్టేట ముంచుతుంటే ఓపిక, సహనం నశించి తీవ్రమైన ఆవేదన, ఆవేశం, ఆక్రోశంతో యువత రగిలి చేసిన పోరాటంగా దీనిని చూడాలి. ప్రారంభంలో విద్యార్థుల పోరాటాన్ని బేఖాతరు చేసిన ప్రధాన మీడియా చానెళ్లు కూడా తదనంతరం తప్పనిసరి పరిస్థితుల్లో మేల్కొన్నాయి. వారి పోరాటాన్ని గుర్తించక తప్పలేదు. ఈ పోరాటం వెనక ఎవరు ఉన్నారన్నది తెలుసుకుంటూనే, విద్యార్థుల్లో ముఖ్యంగా యువతలో నిద్రాణంగా ఉన్న ఆక్రోశాన్ని కూడా గుర్తించాలి. అందుకే బిజెపి నేతలు విదేశీ హస్తం ఉంటే గుర్తించి చర్యలు తీసుకోవడం ఒక ఎత్తయితే..యువతలో నివురుగప్పిన నిప్పులా ఉన్న ఆందోళనలను కూడా గుర్తించాలి. విద్యార్థులు చేసిన ఏ ఉద్యమం కూడా విఫలమైనట్టు ప్రపంచ చరిత్రలో లేదు. అది వివిధ దేశాల స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంతో పాటు ఇప్పుడు కాక్రోచ్‌ల ఉద్యమం వరకు రుజువైంది. విద్యార్థులు, యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలూ, పార్టీలూ మనుగడ సాగించలేవు. ఎంతటి బలమైన నియంతృత్వ ప్రభుత్వమైనా విద్యార్థుల పోరాటానికి తారుమారైన చరిత్ర ఉంది. విద్యార్థులే కదా అని అలుసుగా తీసుకుంటే అధికారం గల్లంతవుతుంది. బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, ఇతర ఆఫ్రికా దేశాల్లో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను చూసిన తరవాత మనం కూడా జాగ్రత్త పడాలి. అలాంటి పరిస్థితి ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో భవిష్యత్తులో రాకుండా ఉండాలంటే సమస్యలను పక్షపాత ధోరణితో సాగదీయకుండా పాలకులు, ప్రభుత్వాలు పరిష్కరించాలి. అధికారం శాశ్వతం అనుకుంటే... వారి రాజకీయ మనుగడకు ప్రమాదం వాటిల్లుతుంది. భవిష్యత్తులో ఇంతకంటే తీవ్ర స్థాయిలో విద్య, ఉద్యోగ, రాజకీయంగా అణచివేయబడ్డ అనేక సామాజిక వర్గాల నుంచి ప్రతిఘటనలు ఎదుర్కోవాల్సి వస్తుందని గుర్తించాలి. ఇకపోతే ఇదొక్కటే అనుకుంటే పొరపాటు. ఎన్నికల్లో కూడా ప్రజలు మెల్లగా మోడీ పాలనపై వ్యతిరేకత వ్యక్త పరుస్తున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని 242 సీట్లకు పరిమితం చేశారు. ఇదే మొదటి హెచ్చరిక. ఇక ఇప్పుడు తాజా ఉప ఎన్నికల ఫలితాలు మరో హెచ్చరికగా చూడాలి. చాపకింద నీరులా ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గుర్తించాలి. పాలనలో మూస పద్ధతి నుంచి బయటపడాలి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పన్నులు వంటివి ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఆస్పత్రులు, విద్యారంగం మరీ దిగజారి పోతున్నాయి. సమాజంలో ప్రతి ఒక్క రంగం జనాలను జలగల్లా పీల్చి పిప్పి చేస్తున్నాయి. వీటిని తక్షణం సమీక్షించుకోక పోతే ఇది పెను ఉప్పెనలా విరుచుకు పడడం ఖాయం. ఎందుకంటే ఉప ఎన్నికలు, విద్యార్థుల ఆందోళనలను బిజెపి నేతలు సీరియస్‌గా తీసుకుని సమీక్షించుకోవాల్సిన అత్యవసర

పరిస్థితి ఇది. బిహార్‌లోని బాంకీపూర్ శాసనసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ విజయం రాష్ట్ర, దేశ రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది. ఉప ఎన్నికలో ఆయన నీరజ్‌కుమార్ సిన్హా అనే బీజేపీ అభ్యర్థిపై విజయం సాధించి ఉండవచ్చు. కానీ, నిజానికి ఆయన ఓడించింది బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్‌నే అని గుర్తించాలి. ఒక్క నితిన్‌నే కాదు మోడీ, అమిత్ షాలను అని కూడా గుర్తించాలి. పదిహేనేళ్ళ క్రితం వరకూ పాట్నా వెస్ట్‌గా ఉన్న ఈ అర్బన్ అసెంబ్లీ స్థానాన్ని వరుసగా ఐదుసార్లు ఘనంగా నెగ్గుకొచ్చిన నితిన్ నబీన్ రాజ్యసభకు తరలడంతో ఈ ఉపఎన్నిక అనివార్యం అయ్యింది. దీనికితోడు, బీజేపీ అధ్యక్షుడి కంటే ముందు ఆయన తండ్రి కిశోర్ ప్రసాద్‌సిన్హా సైతం ఏకబిగిన పలుమార్లు గెలుచుకున్నస్థానం కావడంతో ఈ శాసనసభ ఉపఎన్నిక ఫలితం యావత్ దేశాన్ని ఆకర్షించింది. బిహార్‌లో సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని తొలి బీజేపీ ప్రభుత్వానికి ఎదురైన తొలి ఎన్నికల పరీక్ష ఇది. కాయస్థ, భూమిహార్, రాజ్‌పుట్ ఇత్యాది అగ్రకులాల సంఖ్యాబలం గణనీయంగా ఉన్న ఈ స్థానం చేజారిపోవడం కచ్చితంగా ఆ పార్టీ పెద్దలకు ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఎన్నికల్లో ఆర్జేడీ అభ్యర్థిపై నితిన్ నబీన్ యాభైవేల మెజారిటీతో గెలిచారన్నది దృష్టిలో ఉంచుకుంటే ఇప్పటి పరాజయం తీవ్రత అర్థమవుతుంది. నీట్ పరీక్షలో అవకతవకలు, పిల్లల ఆత్మహత్యలు, ఉధృతంగా సాగిన జెన్‌జీ ఉద్యమం, ఉద్యోగ ఉపాధి అవకాశాల లేమి వంటివి ఈ ఫలితాలను ప్రభావితం చేశాయని చెప్పకతప్పదు. బీజేపీకి గుణపాఠం నేర్పాలన్న లక్ష్యంతో యువతతో పాటు, వారి మనోభావాలకు అనుగుణంగా మధ్యవయసువారు, వృద్ధులు కూడా ఓట్లేశారని, అన్ని కులాలవారు, రంగాలవారు ఏకరీతిన నడిచారని విశ్లేషణలు చెబుతున్నాయి. దేశంలో ప్రతిపక్షపార్టీలు బలహీనంగా ఉండవచ్చు, కానీ, ప్రతిపక్ష స్థానం మాత్రం బలంగానే ఉంది అంటూ పీకే చేసిన వ్యాఖ్యను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి. ఇవి కొన్ని హెచ్చరికలు మాత్రమే. అలాగే ఆత్మపరిశీలన చేసుకోవడానికి వచ్చిన అవకాశంగా బిజెపిలోని మిత్రద్వయం గుర్తించాల్సిన సమయమిది. దేశంలో పాలన బాగుందని తమకు తాము భుజాలు ఎగరేసుకుంటే సరికాదు. ప్రజలు ఏమనుకుంటున్నారో అన్నది తెలుసుకోవడం ముఖ్యం. ముఖ్యంగా విద్యార్థుల కోణంలో విద్యారంగంలో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి, ఉద్యోగ రంగాల్లో మార్పులను తీసుకుని రావాలి. యువత వీటికోసం ఎదురు చూస్తోంది. పన్నులు, ధరలు, విద్యారంగ దోపిడీ, వైద్యరంగంలో దోపిడీ గురించి సామాన్య ప్రజలు సైతం ఆగ్రహంగా ఉన్నారు. ఇవన్నీ కూడా పరిష్కరించగలిగినవే. రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు పాలనను చేరువ చేయగలిగే సమర్థతను ప్రదర్శించగలిగినప్పుడే బిజెపి మనుగడ కొనసాగుతుంది.

గన్నవరం నియోజకవర్గ రాజకీయాల్లో మట్టి దోపిడీ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. గత ప్రభుత్వ కాలంలో జరిగిన అక్రమాలను ప్రస్తుత ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు బహిర్గతం చేయడం పెద్ద చర్చకు దారితీసింది. పోలవరం కుడి కాలువ మట్టి తవ్వకాలు, ప్రభుత్వ పనుల కాంట్రాక్టులలో సాగిన అవినీతిని ఆయన బయటపెట్టారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ పాలనలో జరిగిన ఈ దోపిడీపై విజిలెన్స్ నివేదికలు కూడా స్పష్టమైన నిజాలు వెల్లడించాయి. ఎలాంటి అనుమతులు లేకుండా కోట్ల విలువైన సహజ వనరులను తరలించారని ఆరోపణలు వస్తున్నాయి. నియోజకవర్గ ప్రజల ఆస్తులను కాపాడే బాధ్యతతోనే తాను ఈ నిజాలను బయటపెట్టానని యార్లగడ్డ గట్టిగా చెబుతున్నారు. ఈ పరిణామాలు స్థానిక రాజకీయాల్లో పెను మార్పులకు కారణం అవుతున్నాయి.అక్రమాలు బయటపడతాయనే భయంతో మాజీ ఎమ్మెల్యే వంశీ లీగల్ నోటీసుల మార్గాన్ని ఎంచుకున్నారు. తన పరువుకు భంగం కలిగిస్తున్నారంటూ ఆయన పంపుతున్న నోటీసులు కేవలం భయపెట్టే



# మళ్లీ వల్లభనేనికి కోర్టు తిప్పలు

ప్రయత్నాలని కూటమి శ్రేణులు మండిపడుతున్నాయి. గతంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని సాగించిన అరాచకాలను ప్రజలు ఇంకా మరచిపోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోయాక చట్టపరమైన ముసుగులో తప్పించుకోవాలని చూడటం సరికాదని విమర్శకులు అభిప్రాయపడుతున్నాయి. కోర్టుల ద్వారా భయపెట్టి నోరు మూయించవచ్చనే ఆలోచన కేవలం భ్రమేనని స్థానిక నాయకులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఇలాంటి బెదిరింపులకు పాల్పడటం మాజీ ఎమ్మెల్యే రాజకీయ బలహీనతను స్పష్టంగా బయటపెడుతోంది.బెదిరింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధైర్యంగా ప్రకటిస్తున్నారు. చట్టబద్ధంగా ఏ వేదికపైనైనా ఈ దోపిడీని నిరూపించడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు. కోర్టులకు వెళ్తే అసలు నిజాలు, మట్టి తవ్వకాలకు సంబంధించిన పక్కా ఆధారాలన్నీ బయటకు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించింది నియోజకవర్గాన్ని ప్రక్షాళన చేయడానికే తప్ప ఇలాంటి లీగల్ నోటీసులకు భయపడటానికి కాదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలోనే తేల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం ద్వారా ఆయన తన పట్టును నిరూపించుకుంటున్నారు. ఈ రాజకీయ పోరు రానున్న రోజుల్లో మరింత ముదిరే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.గన్నవరం నియోజకవర్గ ప్రజలు గత ఐదేళ్ల పాలనలో జరిగిన అన్యాయాలను నిశితంగా గమనించారు. విమానాశ్రయం పరిసరాల్లో జరిగిన పనులలోనూ భారీ అవకతవకలు జరిగాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాయల్టీ చెల్లించకుండా తరలించిన వేలాది ట్రక్కుల మట్టి లారీలు రోడ్లను ధ్వంసం చేశాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. యువత ఈ విషయాలను సోషల్ మీడియా వేదికగా విశ్లేషిస్తూ నిలదీస్తున్నారు. పాత తప్పులను కప్పిపుచ్చుకోవడానికి లీగల్ నోటీసులు పంపడం పట్ల ప్రజల్లో వ్యంగ్యమైన చర్చ నడుస్తోంది. అభివృద్ధిని విస్మరించి కేవలం అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టడం వల్లే నాయకులు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని యువత భావిస్తున్నారు. ఈ పరిణామాలు రాబోయే రాజకీయ సమీకరణాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.మొత్తానికి గన్నవరం రాజకీయం ప్రస్తుతం అత్యంత రసవత్తరమైన దశకు చేరుకుంది. యార్లగడ్డ వెంకట్రావు దూకుడు వల్ల వంశీ వర్గంలో తీవ్ర ఆందోళన నెలకొంది. అవినీతిని అంతం చేసే వరకు విశ్రమించేది లేదనే సంకేతాలను ప్రస్తుత నాయకత్వం బలంగా ఇస్తోంది. సోషల్ మీడియా ట్రెండ్స్ ప్రకారం చూస్తే ఈ వివాదం ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. ప్రజలు కూడా నిజాలు ఎటువైపు ఉన్నాయో స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారు.

# ప్రత్యేక పాలనలో పలు అభివృద్ధి పనులు చేసిన గ్రామసభను అడ్డుకోవడం సిగ్గుచేటు

### కార్యదర్శి పై నిరాధారణమైన ఆరోపణలు చేయడం సరికాదు

### ఎమ్మెల్యే పై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### ఉపసర్పంచ్ మీసాల నర్సింహా



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్ ):** ప్రజాపాలనలో భాగంగా నిర్వహించిన గ్రామసభను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గ్రామ సమస్యలపై చర్చ జరగకుండా అడ్డంకులు సృష్టించడం సిగ్గుచేటని దండు మల్కాపూర్ ఉప సర్పంచ్ మీసాల నర్సింహా విమర్శించారు. గ్రామసభలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ పనులపై కార్యదర్శి వివరణ ఇస్తుండగా ఉద్దేశపూర్వకంగా సభను భంగపరిచే ప్రయత్నం చేశారని సర్పంచ్పై ఆరోపించారు.ప్రత్యేక అధికారి పాలనలో గ్రామంలో రూ.53 లక్షల విలువైన అభివృద్ధి పనులు జరిగాయని, వాటికి సంబంధించిన ఎం.బీ. రికార్డులు, ఫోటోలు, కంపెనీలు సమర్పించిన వివరాలు ప్రజల ముందుంచేందుకు కార్యదర్శి సిద్ధంగా ఉన్నప్పటికీ పూర్తి వివరణ ఇవ్వకుండా మైక్ లాక్కొని సభను అడ్డుకున్నారని తెలిపారు. అనంతరం మీడియాను పిలిపించి ఎజెండాలో లేని అంశాలపై ప్రచారం చేయడం వెనుక ముందస్తు ప్రణాళిక ఉందని ఆరోపించారు.ప్రత్యేక పాలనలో సి. ఎస్. ఆర్. నిధులతో రెండు బావులు, రెండు వాటర్ ప్లాంట్లు, రెండు బోర్లు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. వాటికి సంబంధించిన అన్ని అధికారిక రికార్డులు అందుబాటులో ఉన్నప్పటికీ పంచాయతీ కార్యదర్శి పి. రమాదేవిపై నిరాధార ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యదర్శి పనితీరుపై చర్యలు తీసుకోవాల్సింది సంబంధిత శాఖేనని, సస్పెన్షన్ వంటి అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉంటాయని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాల్సిన సర్పంచ్ వ్యక్తిగత విమర్శలు, వివాదాలతో కాలక్షేపం చేస్తున్నారని మీసాల నర్సింహా ఆరోపించారు. కోతుల సమస్య పరిష్కారం, బస్సుల ఏర్పాటు వంటి హామీలను నెరవేర్చడంలో చొరవ చూపాలని సూచించారు. గ్రామసభలో ప్రజల సమస్యలు చర్చించాల్సిన సమయంలో రాజకీయ ఆరోపణలకు ప్రాధాన్యం ఇవ్వడం గ్రామాభివృద్ధికి ఆటంకమని అన్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై గ్రామసభలో అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ గ్రామాలకు నిధులు, అభివృద్ధి పనులు తీసుకొస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో ఎమ్మెల్యేపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే హెచ్చరించారు. సహించబోమని.ఈ సమావేశంలో వార్డు సభ్యులు సుక్క రవీందర్, పక్కిర్ వంశీధర్ రెడ్డి, ఈడుదల ఇంద్రసేన యాదవ్, షేక్ అంజుమ్ అంజద్, ఉప్పరి అనిల్ కుమార్, అత్తాపురం సంతోష్ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బోనాల వేడుకలు

### అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను కాటేదాన్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని వివిధ కాలనీల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘటాల ఊరేగింపులో భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, భక్తి సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి కాలనీ అభివృద్ధే తమ లక్ష్యమని పేర్కొన్నారు. డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ కార్తీక్ రెడ్డి నాయకత్వంలో బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు గుమ్మడి కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్,కోలాన్ సుభాష్ రెడ్డి, ధర్మారెడ్డి, శీలం తిరుపతిరెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, దుర్గేష్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రాఘవేందర్ యాదవ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, కార్మిక శాఖ విభాగ్ అధ్యక్షుడు ఉప్పల్ శ్రీను, అశోక్, ప్రవీణ్, వెంకటరమణ, సునీల్, మహేష్, సామ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అఖిల్,నిఖిల్, నితిన్, చిరు, పవన్, అనిల్, చిన్న, సోను, దీపు, గాంధీ, చింటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం




తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595




# గౌతమ్ మోడల్ స్కూల్‌లో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు

గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్‌మెట్ ఎక్స్ రోడ్, సెక్టార్-3లో ఉన్న గౌతమ్ మోడల్ స్కూల్‌లో మంగళవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. సీతయ్య, ఎస్ఐ జయరాజ్, సైబర్ వారియర్ బృందం, పీవీ-1 సిబ్బంది పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు వివరించారు. ఓటీపీ మోసాలు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలు, లోన్ యాప్ వేధింపులు, ఏపీకే ఫైల్ మోసాలు, పెట్టుబడి మోసాలు, క్రెడిట్ కార్డ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, అలాగే ఆధార్-పాన్ కార్డు దుర్వినియోగంపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద కాల్స్, లింకులు, యాప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# టీడీపీ నేత జయంతి వేడుకల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్: మున్సిపాలిటీలో విచిత్ర రాజకీయం!

**రామకృష్ణాపూర్ ఆగస్టు 4 ( క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక టాగూర్ స్టేడియం ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఓ జయంతి వేడుక క్యాతనపల్లి మున్సిపల్ రాజకీయంలోవిచిత్రం చోటు చేసుసుకుంది.మాజీ తెలుగుదేశం పార్టీ నేత, తవక్కల్ హైస్కూల్ వ్యవస్థాపకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ (లాడెన్) ముందుండి నడిపించడం, దీనికి బీఆర్ఎస్ మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, రాజా రమేష్ తదితరులు హాజరుకావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పరస్పరం విమర్శలు చేసుకునే కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు ఇలా ఒకే వేదికపైకి రావడం వెనుక పట్టణ కాంగ్రెస్ పార్టీ కేడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోందని సమాచారం. విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ నెపంతో పార్టీ సిద్ధాంతాలను గాలికి వదిలేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# గోల్డెన్ టెంపుల్ సెంటర్‌లో మ్యాన్‌హోల్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి సహకారంతో పనులు పూర్తి



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రజలను చాలా కాలంగా ఇబ్బంది పెడుతున్న గోల్డెన్ టెంపుల్ సెంటర్‌లోని మ్యాన్‌హోల్ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి సహకారంతో, మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో మరమ్మతు పనులు చేపట్టి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. మ్యాన్‌హోల్ సమస్య కారణంగా స్థానికులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, సంబంధిత అధికారుల సమన్వయంతో చేపట్టిన పనుల ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్య పరిష్కారానికి సహకరించిన మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, మాల్యాద్రి నాయుడు, అలాగే కృషి చేసిన మున్సిపల్ సిబ్బందికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# సంస్థాన్ నారాయణపూరశీ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్



**సంస్థాన్ నారాయణపూరశీ, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సంస్థాన్ నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ ఎంట్రీ బుక్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, నమోదు విధానం సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత, నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, స్టేషన్‌లోని మొత్తం వాతావరణాన్ని పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ ఎస్‌హెచ్ఓ పాండు ఎస్పీ వెంట ఉండి పోలీస్ స్టేషన్ పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలు ప్రస్తుత పరిస్థితులపై, వివరాలు అందించారు.పోలీస్ స్టేషన్‌లో క్రమశిక్షణ, రికార్డుల సమర్థవంతమైన నిర్వహణ, అప్రమత్తత, ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన, ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం సిబ్బంది అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశించారు.



## శిశువుకు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే శ్రేష్టం : సిడిపిఒ లావణ్య కుమారి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదల కోసం తల్లిపాలు మేలు అని సిడిపిఒ లావణ్య అన్నారు.మునుగోడు ప్రాజెక్టు పరిధిలోని పులిపలుపుల అంగన్వాడీ కేంద్రంలో మునుగోడు సిడిపిఓ లావణ్య కుమారి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ తల్లిపాలు పట్టించడం వల్ల ముర్రుపాలలో ఉండే రోగ నిరోధక శక్తి శిశువుకు అందుతుందని వివరించారు. శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని అనంతరం పోషకాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని, తల్లి ఆరోగ్యానికి కూడా తల్లిపాలు ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ ఏం నాగమణి, గ్రామ సర్పంచ్ కమ్మంపాటీ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సతీష్,పాఠశాల హెడ్మాస్టర్ కళావతి, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్లు ఈశ్వరమ్మ, సుమలత, ఝాన్సీ మరియు గర్భిణీలు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.


## ఐఖ్యమత్యంగా పనిచేయండి: ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన గండిపేట మండల టియూడబ్ల్యూజే -ఐజేయూ నూతన కార్యవర్గ సభ్యులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులు సమస్యల పరిష్కారానికి తమ వంతుగా ఐఖ్యమత్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ అన్నారు. టీయూడబ్ల్యూజే గండిపేట మండల నూతన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండిపేట మండల పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సమస్యలు పెరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. వాటి పరిష్కారానికి అధికారులు తమ శాయ శక్తులా కృషి చేస్తున్నారన్నారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. అందుకు అనుగుణంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా వచ్చే ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇప్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుడు జి.రాము యాదవ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎ.రాజేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు టి.సత్యంగౌడ్, అంకం గోపాల్, బి.ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శిరందాస్ నరేందర్, కోశాధికారి పి.నర్సింహులు, సంయుక్త కార్యదర్శి శిరందాస్ ప్రభాకర్, ఏర్వ శివకుమార్, కార్యనిర్వాహక కార్యదర్శులు జి.విజయ్ కుమార్, ఎన్. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు కోట శ్యామ్ కుమార్, విజయ్ ప్రతాప్ లు పాల్గొన్నారు....

## విద్యుదాఘాతంతో గుర్తుతెలియని యువకుడి మృతి



**బాలానగర్, ఆగస్ట్ 04 (క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని బాలానగర్ టీ-జంక్షన్ వద్ద సోమవారం అర్ధరాత్రి విషాదకర ఘటన చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం విద్యుదాఘాతానికి గురై సుమారు 30 ఏళ్ల వయస్సు గల గుర్తు తెలియని యువకుడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపట్టిన విద్యుత్ శాఖ అధికారులు, బాలానగర్ టీ-జంక్షన్లోని శ్రీ మల్లికార్జున చెరకు రసం దుకాణం వద్ద విద్యుత్ షాక్కు గురికావడం వల్లే యువకుడు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రస్తుతం మృతుడి గుర్తింపు కోసం పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతడిని గుర్తించ గలిగిన వారు వెంటనే బాలానగర్ పోలీసులను సంప్రదిం చాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపగా, విద్యుత్ భద్రతా ప్రమాణాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అరుదైన గుండె లోపాలతో బాధపడుతున్న ఆఫ్రికా చిన్నారికి పునర్జన్మ

## మెడికవర్ హాస్పిటల్స్‌లో అత్యాధునిక గుండె శస్త్రచికిత్స విజయవంతం







**గండిపేట(క్రైమ్ మిర్రర్):** పుట్టుకతోనే అరుదైన, క్లిష్టమైన గుండె లోపాలతో బాధపడుతున్న ఆఫ్రికాకు చెందిన 8 నెలల చిన్నారి మైజా జిబ్రిల్ బిషీర్కు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అత్యాధునిక గుండె శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ప్రస్తుతం చిన్నారి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్‌కు సిద్ధంగా ఉన్నట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. చిన్నారి గుండెలో పుట్టుకతోనే ఉన్న అనేక క్లిష్టమైన లోపాల కారణంగా గుండె నుంచి ఊపిరితిత్తులకు రక్తప్రసరణ సక్రమంగా జరగక, శరీరానికి తగినంత ఆక్సిజన్ అందడం లేదు. దీంతో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పాలుతాగలేకపోవడం, బరువు పెరగకపోవడం, పెదాలు, చేతివేళ్లు నీలం రంగులోకి మారడం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురయ్యాయి. సకాలంలో చికిత్స అందకపోతే ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని వైద్యులు వెల్లడించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా. అమోల్ గుప్తా నేతృత్వంలో, డా. ప్రియాంక పాటిల్ బృందం జూలై 14న బైడైరెక్షనల్ గ్లెన్ అనే అత్యాధునిక గుండె శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ శస్త్రచికిత్సతో ఊపిరితిత్తులకు రక్తప్రసరణ మెరుగుపడి, గుండెపై ఒత్తిడి తగ్గడంతో పాటు శరీరానికి ఆక్సిజన్ సరఫరా గణనీయంగా పెరిగింది. శస్త్రచికిత్స అనంతరం చిన్నారికి ఎక్కువసేపు వెంటిలేటర్ అవసరం లేకుండానే స్వయంగా శ్వాస తీసుకునే స్థితికి చేరుకోవడం వైద్యపరంగా విశేషంగా నిలిచింది. అనంతరం కార్డియాక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో నిపుణుల పర్యవేక్షణలో చికిత్స అందించగా చిన్నారి వేగంగా కోలుకుని ఆరోగ్యంగా ఇంటికి వెళ్లే స్థితికి చేరుకుంది. ఈ సందర్భంగా డా. అమోల్ గుప్తా మాట్లాడుతూ, పుట్టుకతో వచ్చే గుండె లోపాలను ముందుగానే గుర్తించి నిపుణులను సంప్రదిస్తే అత్యంత క్లిష్టమైన సమస్యలను కూడా విజయవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు. శిశువుల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, పాలుతాగకపోవడం, బరువు పెరగకపోవడం, పెదాలు లేదా గోళ్లు నీలం రంగులో కనిపించడం, తరచూ ఛాతీ ఇన్‌ఫెక్షన్లు రావడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పీడియాట్రిక్ కార్డియాక్ నిపుణులను సంప్రదించాలని సూచించారు. అత్యాధునిక వైద్య సాంకేతికత, అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్లు, సమర్థవంతమైన కార్డియాక్ క్రిటికల్ కేర్ సేవలతో మెడికవర్ హాస్పిటల్స్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి వచ్చే చిన్నారులకు కూడా విశ్వసనీయ చికిత్సా కేంద్రంగా గుర్తింపు పొందుతోందని ఆస్పత్రి యాజమాన్యం పేర్కొంది.

# కమిషనర్ తీరుపై భగ్గు మన్న బీఆర్ఎస్



### తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్

### నిష్పక్షపాత విచారణ జరపకుంటే కోర్టును ఆశ్రయిస్తామని రాజా రమేష్ హెచ్చరిక


**క్యాతనపల్లి, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహారశైలిపై బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కమిషనర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధులను, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కమిషనర్‌ను వెంటనే బదిలీ చేయాలని, లేదంటే ప్రజాక్షేత్రంలోనూ, న్యాయస్థానాల్లోనూ పోరాటం తప్పదని హెచ్చరించారు.ఇటీవల బాధ్యతలు చేపట్టిన కమిషనర్ స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సంప్రదించకుండానే ఏకపక్షంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకుంటూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలో ఇళ్లు నిర్మించుకునే వారితో పాటు టీ దుకాణాలు, కూరగాయల వ్యాపారులు వంటి చిరు వ్యాపారులను వేధిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ విషయాలపై ప్రశ్నించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులతో కమిషనర్ దురుసుగా ప్రవర్తించారని, "నన్ను అడగడానికి నువ్వెవరు.. నా ఇష్టం వచ్చినట్లు చేస్తాను" అని మాట్లాడారని రాజా రమేష్ తెలిపారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకునే అధికారులు ప్రజలను వేధించడం తగదని హితవు పలికారు.గతంలో కాంగ్రెస్ నాయకులే కమిషనర్‌పై అవినీతి ఆరోపణలు చేసి బదిలీ చేయించారని, ఇప్పుడు అధికార పార్టీ నాయకులు, బ్రోకర్ల సహకారంతో తిరిగి క్యాతనపల్లికి తీసుకొచ్చారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో రాజకీయ కక్షసాధింపులకు మున్సిపాలిటీని వేదికగా మార్చే ప్రయత్నం జరుగుతోందన్నారు. సింగరేణి కార్మికుల కష్టార్జితాన్ని దోచుకోవడానికే ఈ అధికారిని ఇక్కడికి తీసుకొచ్చారా అని ప్రశ్నించారు.ప్రజాప్రతినిధులు, ప్రజల పట్ల కమిషనర్‌కు గౌరవం లేదని, అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా మాత్రమే వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇళ్లు నిర్మించుకునే సమయంలో ఎవరైనా అక్రమంగా డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు భయపడవద్దని, ధైర్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. క్యాతనపల్లి ఎవరికీ ఏటీఎం కాదని, ఇది పోరాటాల గడ్డ అని పేర్కొన్నారు.కమిషనర్‌తో జరిగిన ఘటనలో ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నప్పటికీ, కమిషనర్ ఫిర్యాదుపై మాత్రమే వెంటనే కేసు నమోదు చేశారని రాజా రమేష్ తెలిపారు. తాము ఇచ్చిన ఫిర్యాదుపై ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేపట్టలేదని, కేసు నమోదు చేశారో లేదో కూడా తెలియదన్నారు. అంతేకాకుండా తమ ఫిర్యాదులో సాక్షులుగా పేర్కొన్న ఐదుగురిపైనా కేసులు నమోదు చేయడం దుర్మార్గమని విమర్శించారు. పోలీసులు ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, కమిషనర్‌పైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలా చేయకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించి చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల మేరకు న్యాయం కోసం కోర్టులోనే పోరాడతామని తెలిపారు. కమిషనర్ వైఖరిలో మార్పు రాకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షులు కంబగోని సుదర్శన్ గౌడ్,బీఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ ఉద్యోగి కుటుంబానికి రూ.34 లక్షల ఎక్స్‌గ్రేషియా, కారుణ్య నియామకం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని శంషాబాద్ సబ్ డివిజన్, చిన్న గోల్కొండ ప్రాంతానికి చెందిన విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఎం. అనిల్ కుమార్ విధి నిర్వహణలో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన భార్య ఎం. రజితకు విద్యుత్ శాఖ ద్వారా కారుణ్య నియామకం కల్పించడంతో పాటు రూ.34 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేశారు. అదేవిధంగా ఎస్‌బీఐ ద్వారా రూ.1 కోటి బీమా (ఇన్సూరెన్స్) మంజూరు చేయించారు. ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన రాజేంద్రనగర్ రత్నాకర్, హెచ్-82 నాయకులు కిరణ్, కె. రాజుతో పాటు సహకరించిన ఇతర నాయకులకు ఎం. రజిత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఆర్టిజన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డివిజనల్ ఇంజనీర్ (డీఈ) దృష్టికి నాయకులు తీసుకెళ్లగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్-82 సర్కిల్ అధ్యక్షుడు కె. రాజు, డివిజన్ అధ్యక్షుడు అనిల్, డివిజన్ కార్యదర్శి సిద్ధులు, ఇతర హెచ్-82 నాయకులు, అలాగే ఇతిహాస్ యూనియన్ నాయకులు స్వామి, సాజిద్ , పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కుని మహిళ మృతి..... నిర్లక్ష్యంపై పోలీసులకు ఫిర్యాదు....



**చందానగర్ క్రైమ్ మిర్రర్ :** చందానగర్ లో ని చాట్వాజ్ మెన్షన్ అపార్ట్‌మెంట్‌లో సోమవారం ఉదయం జరిగిన లిఫ్ట్ ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది.ఫిర్యాదుదారుడు ధాడి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. అతని భార్య అనసూయ(43)తో కలిసి అపార్ట్‌మెంట్‌లోని తన మేనమామను పరామర్శించేందుకు వెళ్లారు. ఉదయం సుమారు 11 గంటలకు గ్రౌండ్ ఫ్లోర్‌లో లిఫ్ట్ బటన్ నొక్కారు. శ్రీనివాస్ ముందుగా లిఫ్ట్‌లోకి ఎక్కిన తర్వాత, అనసూయ ఎక్కుతున్న సమయంలో లిఫ్ట్ తలుపులు పూర్తిగా మూసుకోకముందే అకస్మాత్తుగా పైకి కదిలింది. దీంతో అనసూయ లిఫ్ట్ మరియు ఫ్లోర్ మధ్య ఇరుక్కుని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను చందానగర్‌లోని అర్చనా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. ప్రమాదం జరిగిన సమయంలో లిఫ్ట్ మరమ్మత్తులు జరుగుతున్నాయని, టెక్నీషియన్ అనిల్ కుమార్ విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండా, ఎలాంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకుండా పనులు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు రామ్ రెడ్డి, యోగేందర్, వెంకట్ రెడ్డి మరియు లిఫ్ట్ మెయింటెనెన్స్ కంపెనీ జాన్సన్ ఎలివేటర్స్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 5-8-2026



# అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలి



## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, ఆగస్టు 4 (క్రైమ్ మిర్రర్):** జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశించారు. మంగళవారం మందమర్రి మండల కేంద్రంలోని బి-1 క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, తాహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు రాజలింగు, మురళీకృష్ణ, ఎంపీడీఓ రాజేశ్వర్‌లతో కలిసి వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అమృత్ 2.0 పథకం కింద చెన్నూర్ నియోజకవర్గంలో రూ.100 కోట్ల వ్యయంతో నీటి ట్యాంకులు, పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మందమర్రి ప్రాంతంలో చేపట్టిన పనులకు దాదాపు 95 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, అర్హులైన లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్లు కేటాయిస్తామని మంత్రి వెల్లడించారు. వైకుంఠధామాల నిర్మాణాలు 50 శాతం పూర్తయ్యాయని, కబరస్థాన్ పనులతో పాటు సమాజానికి ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం సోలార్, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా క్యాతనపల్లి ఎంఎన్ఆర్ గార్డెన్ నుంచి శ్రీనివాస గార్డెన్ వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడొద్దని, కాంట్రాక్టర్ల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.సమీక్ష అనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేస్తూ, నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం:జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్




**నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం అని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు..నల్గొండలోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో సంక్షేమ,పోలీస్,ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్సిసి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన " 10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ "మెగా ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలు, డిజిటల్, డ్రగ్స్ ,మద్యం,సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు.ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.దీనికి వ్యవస్థతో పాటు, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు. యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుందని తెలుసుకోవాలన్నారు.డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని, ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబం, సమాజం ప్రభావితమవుతాయని అన్నారు. ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తున్నదని అన్నారు. ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా, డ్రగ్స్ తీసుకొమ్మని బలవంతపెట్టినా, అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. 2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు.ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు.గత మే లో జరిగిన " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు.

# దళితులను చిన్నచూపు చూస్తున్న ప్రజా ప్రభుత్వం

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్,కౌన్సిలర్ రవికుమార్ యువ నాయకులు మంచన్పల్లి ఆనందం

### టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు భద్రతను తొలగించడమే నిదర్శనం

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దళితులను చిన్న చూపు చూస్తుందని దానికి నిదర్శనం టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వం భద్రతను తొలగించడమే ఇందుకు నిదర్శనమని పరిగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్ రవికుమార్, బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు మంచంపల్లి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో మంగళవారం బహార్ పేట నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బిఆర్ఎస్ పార్టీ నిరసన నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వం కక్షగట్టి వారికి భద్రతను తొలగించడం బాధాకరమని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు రాష్ట్రంలో ఎక్కడ ఏమి జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. భద్రతను తొలగించిన ప్రభుత్వం వారికి తిరిగి భద్రతను ఏర్పాటు చేయాలని వారు సూచించారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు రాస్తారోకాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, విజయ్ ఆర్య కౌన్సిలర్ జాన్ రవికుమార్, శ్రీనివాస్, తాహేర్ అలీ, ఆనెం ఆంజనేయులు, సేవియా నాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# టీడీపీ నేత జయంతి వేడుకల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్: మున్సిపాలిటీలో విచిత్ర రాజకీయం!

**రామకృష్ణాపూర్ ఆగస్టు 4 ( క్రైమ్ మిర్రర్):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక టాగూర్ స్టేడియం ప్రాంతంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఓ జయంతి వేడుక క్యాతనపల్లి మున్సిపల్ రాజకీయంలోవిచిత్రం చోటు చేసుసుకుంది.మాజీ తెలుగుదేశం పార్టీ నేత, తవక్కల్ హైస్కూల్ వ్యవస్థాపకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ (లాడెన్) ముందుండి నడిపించడం, దీనికి బీఆర్ఎస్ మున్సిపల్ చైర్‌పర్సన్ సంధ్యారాణి, రాజా రమేష్ తదితరులు హాజరుకావడం స్థానికంగా చర్చనీయాంశమైంది. పరస్పరం విమర్శలు చేసుకునే కాంగ్రెస్, బీఆర్ఎస్, నాయకులు ఇలా ఒకే వేదికపైకి రావడం వెనుక పట్టణ కాంగ్రెస్ పార్టీ కేడర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోందని సమాచారం. విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ నెపంతో పార్టీ సిద్ధాంతాలను గాలికి వదిలేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.




# ఓం నగర్ కాలనీలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తి

### సి-బ్లాక్‌లో ఓవర్‌లోడ్ సమస్యకు ఊరట

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ఓం నగర్ కాలనీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు (పిట్టింగ్) పనులు మంగళవారం విజయవంతంగా పూర్తయ్యాయి బీఆర్ఎస్ పార్టీ 122వ డివిజన్ సీనియర్ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ తెలిపారు. దీంతో కాలనీలోని సి-బ్లాక్‌లో నెలకొన్న విద్యుత్ ఓవర్‌లోడ్ సమస్య గణనీయంగా తగ్గనున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు, తరచూ ఎదురవుతున్న లోడ్ సమస్యలు, అంతరాయాలు తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సహకరించిన టీఎస్‌పీడీసీఎల్ ఏఈ, ఏడీఈ, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్ సిబ్బందికి ఓం నగర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 122వ డివిజన్ సీనియర్ నాయకులు ఎం. నవీన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పూర్తి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా కాలనీలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు.



# వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి....

### ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి...

### రోడ్డుపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా...

### పోలీసుల జోక్యంతో కనిపించని బీఆర్ఎస్ నాయకులు



**వనపర్తి ఆగస్టు04 క్రైమ్ మిర్రర్ :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని వనపర్తి--పెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రోడ్డు విస్తరణ, బాధితులకు పునరావాసం వంటి అంశాలపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, కమిషనర్లు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ధర్నా ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని, ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపై నిరసన చేపట్టడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి నిరసనలకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సూచించారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి,మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి,9వ వార్డు కౌన్సిలర్ మన్యంతో పాటు మరికొందరు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిరసనలో పాల్గొన్న నాయకులు మున్సిపల్ కమిషనర్ సంఘటనా స్థలానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు.ధర్నా ప్రారంభంలో పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు కనిపించినప్పటికీ, పోలీసులు రావడంతో చాలామంది అక్కడి నుంచి వెళ్లిపోవడం స్థానికుల మధ్య చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తగిన పునరావాసం కల్పించాలని వారు కోరారు.

# వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహని సెక్రటేరియట్ లోని ఆయన చాంబర్లో కలిసి మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై చర్చించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

సానుకూలంగా స్పందించి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చిన మంత్రి దామోదర రాజనర్సింహా

వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించి న నివేదిక ఇవ్వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఉన్నత అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర రాజనర్సింహా



**హైదరాబాద్, ఆగస్టు 04(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా సబ్ సెంటర్లు పీహెచ్సీలు సిహెచ్సిలు ఏరియా ఆసుపత్రులను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు, సిబ్బంది, సాంకేతిక పరికరాలు, కావలసిన నిధులకు సంబంధించిన వివరాలతో పాటు చేయాల్సిన అభివృద్ధి పై ఈరోజు హైదరాబాదులోని సెక్రటేరియట్లో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ సమావేశంలో మునుగోడు, నాంపల్లి, పిహెచ్సిల ఆధునీకరణతోపాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, మర్రిగూడ సిహెచ్సి ని 30 పడకల నుండి 50 పడకలకు పెంచడం సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన పోస్టుమార్టం ఎగ్జామిన్ రూమ్,, చండూరు రెవిన్యూ కేంద్రంలో వంద పడకలతో ఏరియా ఆసుపత్రి మంజురు నిర్మాణం, గట్టుపల్ పిహెచ్సికి సిబ్బంది నియామకం సాంకేతిక పరికరాల కల్పన,, జాతీయ రహదారి 65 పై ప్రమాదాలు జరిగినప్పుడు గోల్డెన్ హవర్లో హైదరాబాదు తీసుకెళ్లలేకపోతున్నారని ఈలోపే చాలామంది మరణిస్తున్నారని.. చౌటుప్పల్ ప్రాంతంలో అత్యవసర చికిత్స కోసం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు,, ట్రామా కేర్ సెంటర్ తో పాటు చౌటుప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ సాంకేతిక పరికరాల కల్పన తో అభివృద్ధి చేయాలని కోరారు...ప్రస్తుతం గ్రామాలలో నిర్మించే ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల బడ్జెట్ మారుతున్న పరిస్థితులు, పెరుగుతున్న ధరలు, అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సరిపోవడం లేదని సబ్ సెంటర్లతో పాటు పిహెచ్సిలు సిహెచ్సీ లు, ఏరియా ఆసుపత్రుల బడ్జెట్ పెంపు విషయం పై కూడా చర్చించారు..ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి చేయాలనీ చెప్పిన విషయాలన్నింటిని మంత్రి దామోదర రాజనర్సింహా నోట్ చేసుకొని మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధికి హామీ ఇచ్చారు..వెంటనే వారం రోజుల్లో మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించిన నివేదిక తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు... చౌటుప్పల్ ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను ఈ నెల చివరికల్లా పూర్తి చేయాలని, సెప్టెంబర్లో హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు...మునుగోడు నియోజక వర్గంలోని ప్రభుత్వ హాస్పిటళ్ల అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్షించారు. చౌటుప్పల్లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్,,ట్రామా కేర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలోని హాస్పిటళ్లు అన్నింటినీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి తో పాటు ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్, నల్గొండ జిల్లా డీఎంహెచ్, డాక్టర్ రాహుల్,డి సి హెచ్ మాతృ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, డి సి హెచ్ సూర్య శ్రీ లు పాల్గొన్నారు....



# వేతనం పెంచంక పోతే ఆగస్టు 17 నుంచి నిరవధిక సమ్మె చేపడతాం

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్

గిరిజన సంక్షేమ శాఖ ఏడి సర్వేశ్వర్ రెడ్డికి సమ్మె నోటీసు అందజేత.

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ ఉపాధ్యాయుల గౌరవ వేతనాన్ని పెంచాలని వేతనం పెంచకపోతే ఆగస్టు 17 నుండి నిరవధిక సమ్మె చేపడతాం అని గిరిజన సంక్షేమ శాఖ ఏడి సర్వేశ్వర్ రెడ్డికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ నిరవధిక దీక్ష సమ్మె నోటీసును ఉపాధ్యాయులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2015 - 16 విద్య సంవత్సరం నుండి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్,సిఆర్టి ఉపాధ్యాయులతో పాటు సమానంగా విద్యా అర్హతలు ఉండి వారితో పాటు సమానంగా విద్యాబోధన చేస్తున్న మాకు నెలకు 10,300 వేతనం మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలసరి వచ్చిన జీతంతో నిత్యవసరాల సరుకులను కొనలేక కుటుంబ పోషణ భారంగా మారిందని అన్నారు. సియార్టీలకు ఇచ్చే గౌరవ వేతనంతో మాకు కూడా అలాంటి గౌరవ వేతనము అందివాలని మా యొక్క ఫైల్ ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉందని,ప్రభుత్వ అధికారులకు,రాజకీయ ముఖ్య నాయకులకు,ప్రభుత్వం దృష్టికి పలుమార్లు విన్నవించిన ఎలాంటి స్పందన లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిఆర్టిలతో కూడిన గౌరవ వేతనం పెంపుదల కొరకు ఆగస్టు 17న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 339 మంది అకాడమి ఇన్ స్ట్రక్టర్ ఉపాధ్యాయులతో భారీ ఎత్తున నిరవాదిక సమ్మె దీక్ష చేపడుతున్నామని హెచ్చరించారు. ఆగస్టు 17 తారీకు వరకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మాకు గౌరవ వేతనం వచ్చేలా చూడాలని, లేనియెడల ప్రభుత్వం పై వత్తిడి ఇచ్చే విధంగా,నిరవధిక సమ్మె చేపడతాం అని, సమ్మెను మాత్రం ఆపే ప్రసక్తే లేదని ఖండిస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ




మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 4: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ చౌరస్తా నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సుమారు 1,500 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ను ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల వారి ఉన్నత విద్యకు ఆటంకాలు ఎదురవుతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో సుమారు రూ.10,500 కోట్ల బకాయిలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వాన్ని కారణంగా చూపుతూ ప్రస్తుత ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని న్యాయస్థానం పలుమార్లు సూచించినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఆగస్టు 6న హైదరాబాద్లో నిర్వహించే మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు ఎం. రవినాయక్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్, కార్యదర్శి కుర్ర సైదానాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్, లోహి, ఝాన్సీ, బన్ని, హనుమంతు, పవన్, తరుణ్, సిపాయి, కల్పన, రాధిక, కళ్యాణి, స్పందన, శిరీష, కావ్య, అంజలి, మానస తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర





**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అన్నారు. పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్సిగ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని రమణ అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్సిగ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు. వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనములోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆగస్టు 18 వరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని వారు డిమాండ్ చేశారు. అభివందనములతో.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌని వెంకన్న బాండ్ల వెంకట మల్లయ్య గౌని సాంబయ్య రాష్ట్ర కార్యదర్శి షౌకాని సీతారాములు రాష్ట్ర కమిటీ సభ్యులు మొగుళ్ళ వెంకన్న బుర్ర సుధాకర్ తాళ్లపల్లి నరసయ్య సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోడపట్ల సుదర్శన్ కొండం కరుణాకర్ సంఘం గౌరవ అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ ఎర్ర శ్రీనివాస్ గౌడ సంఘం గౌడ సంఘం గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమర్ గాని ఎంకన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, జై గౌడ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలంపల్లి నాగరాజ్ మొక్క రవీందర్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షు కార్యదర్శి బండి పద్మ మెరుగు రమణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోడపట్ల నాగేశ్వరరావు మద్దెల పుల్లారావు పొట్లపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు



# "సత్యానందం" మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటు..

## టీడబ్ల్యూజెఎఫ్ ఖమ్మం అధ్యక్షులు సయ్యద్ ఖదీర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రముఖ వర్కింగ్ జర్నలిస్ట్ "సత్యానందం" మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అని టీ డబ్ల్యూ జె ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ అన్నారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన టీ డబ్ల్యూ జె ఎఫ్ సభ్యుడు, బోనకల్ విజన్ఆంధ్ర జర్నలిస్ట్ సత్యానందం సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం జర్నలిస్ట్ సత్యానందం భౌతిక ఖాయాన్ని సయ్యద్ ఖదీర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ.. వర్కింగ్ జర్నలిస్టు సత్యానందం సమాజహితం కోసం పనిచేసేవారని, రోడ్డు ప్రమాదం మృత్యువు రూపంలో కబళించడం, నేడు సత్యనశీదం మనమధ్య లేకపోవడం భాదాకరమని, ఆయన జ్ఞాపకాలు మనకు గుర్తులుగా మిగిలి పోతాయని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు. సత్యనందం కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా కార్యదర్శి పల్లా కొండలరావు, నాయకులు షేక్ అర్షద్ ఖాన్, ఇంటి ప్రసాద్, నవతెలంగాణ సర్కులేషన్ జిల్లా ఇన్చార్జి ఇరుగు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# మందా సత్యానందం కు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ నివాళులు...

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సోమవారం రాత్రి రావినూతల దగ్గరలో వేబ్రిడ్జ్ దగ్గర ప్రమాద వశాత్తు మరణించిన బోనకల్ విజన్ ఆంధ్ర రిపోర్టర్ ప్రజానాట్యమండలి బోనకల్ మండల కమిటీ సభ్యులు మందా సత్యానందం కు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నామని. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నామ లక్ష్మీనారాయణ, వేముల సదానంద్ లు ఒక ప్రకటనలో లో తెలియజేసారు. సత్యానందం మరణం చాలా బాధాకరం అనీ కళారంగానికి తీరని లోటు అని ఆయనకు ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీ వైపు నుండి జోహార్లు అర్పిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

**మంద సత్యానందం కాల మృతికి ప్రజానాట్యమండలి మధిర డివిజన్ కమిటీ నివాళి**

సోమవారం రాత్రి బోనకల్ నుండి రావినూతల రోడ్డు మీదుగా వేబ్రిడ్జి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విజన్ ఆంధ్ర రిపోర్టర్ మరియు ప్రజానాట్యమండలి మండల కమిటీ సభ్యుడు కళాకారుడు మంద సత్యానందానికి ప్రజానాట్యమండలి డివిజన్ కార్యదర్శి నోముల పుల్లయ్య జిల్లా కమిటీ సభ్యుడు కంకణాల గోపాలరావులు మంద సత్యానందం భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. సత్యానందం అనేక సందర్భాల్లో అనేక ప్రజా ఉద్యమాలు కళాకారుడిగా చాలా చురుకైన పాత్రను పోషించారని ప్రముఖ వీధి నాటిక "వీర తెలంగాణ" నాటికలో అనేక ప్రదర్శనలో పాల్గొన్నారు ఆయన మృతి ప్రజా నాట్యమండలి ఉద్యమానికీ తీరని లోటు అని వారికి ప్రజానాట్యమండలి మధిరడివిజన్ కమిటీ నుండి సంతాప నివాళులర్పిస్తున్నామని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు.

# వావిలాల జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం







## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పరిశ్రమలు భాగస్వామ్యం కావాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 04:** ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్‌టెక్ కంపెనీ సహకారంతో బాల వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు అదనపు తరగతి గదులను ఎమ్మెల్సీ అంజిరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం మరో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలే అధిక సంఖ్యలో విద్యాభ్యాసం చేస్తున్నారని, వారి కోసం నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యారంగ అభివృద్ధికి బాల వికాస్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ, నియోజకవర్గంలో మరిన్ని విద్యా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే అన్నారు. విద్యను కేవలం ఉద్యోగం కోసం కాకుండా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగడానికి సాధనంగా భావించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతిభతో పాటు కృషిని జోడిస్తే విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత, నిధులను మరింతగా వినియోగించాలని కోరారు. పాఠశాల నుంచి ప్రధాన రహదారి వరకు సీసీ రోడ్డు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, వెంటనే సీసీ రోడ్డు నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ తాన్యను ఆదేశించారు. వావిలాల గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ తాన్య, బాల వికాస్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, కౌన్సిలర్లు అశోక్, సతీష్, కో-ఆప్షన్ సభ్యుడు రవీందర్, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రోగ్రామ్ మేనేజర్ తిరుపతి, మోల్డ్‌టెక్ ప్రతినిధి ఉగేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగంతో పాటు ఉన్నత చదువు.. పీహెచ్‌డీ సాధించిన గ్రామ కార్యదర్శి

### మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన పూసపాటి నరేష్ ఘనత

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 4: కృషి, పట్టుదలతో ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా సాధించారు మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శి డాక్టర్ పూసపాటి నరేష్. ఆయన సాధించిన విజయంపై గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. 2009 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నరేష్.. 2018లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పీహెచ్‌డీకి ప్రవేశం పొందారు. అనంతరం 2019లో గ్రామపంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే తన పరిశోధన పర్యవేక్షకుడు ప్రొఫెసర్ చంద్రు మార్గదర్శకత్వంలో 'దక్షిణ భారతదేశంలో ప్రాంతీయ పార్టీల ప్రభావం-- తెలంగాణలో టీఆర్ఎస్ పాత్ర' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఇందుకు గుర్తింపుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టా ప్రదానం చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.. తన తల్లిదండ్రుల కలను నెరవేర్చాలనే సంకల్పంతోనే పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ విజయాన్ని తల్లిదండ్రులు పూసపాటి నాగయ్య, నాగమణి, సతీమణి సాయి శిరీషతో పాటు తనకు అండగా నిలిచిన కుటుంబ సభ్యులకు, దివంగత అన్న పూసపాటి రవీందర్ స్మృతికి అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. డాక్టర్ నరేష్ సాధించిన విజయంతో ఆలగడప గ్రామానికి గుర్తింపు లభించిందని గ్రామస్తులు అభినందించారు.

# ట్రంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

### న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు

వాషింగ్టన్,ఆగస్ట్4:సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమోక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది. ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు.

# కొత్తపేట బీజేపీ కార్యవర్గ సమావేశంలో ఎస్ఐఆర్, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలపై దిశానిర్దేశం



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, ఆగస్ట్ 04:** కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయం (న్యూ నాగోల్)లో మంగళవారం డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, రంగారెడ్డి జిల్లా (అర్బన్) ఉపాధ్యక్షురాలు నందికొండ గీతారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కృష్ణ ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షుడు, హర్ ఘర్ తిరంగా కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, కో-కన్వీనర్ శ్రవణ్ గౌడ్, జిల్లా యువ మోర్చా నాయకుడు పారంద సాయి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై కార్యకర్తలకు నాయకులు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు ఎస్ఐఆర్ ఫారమ్‌లు అందని వారు సంబంధిత బీఎల్‌వోల నుంచి వెంటనే ఫారమ్‌లు తీసుకుని, పూర్తి వివరాలతో నింపి నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ప్రతి బూత్‌లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ఓటర్లు ఎవరూ మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "హర్ ఘర్ తిరంగా -- ఘర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి చేరేలా విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో చైతన్యం కల్పించి, దేశభక్తిని పెంపొందించే కార్యక్రమంలో అందరినీ భాగస్వాములను చేయాలని కోరారు. పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి కార్యకలాపాల విస్తరణ, రానున్న కార్యక్రమాల నిర్వహణపై కూడా సమావేశంలో చర్చించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్ పనులపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ సమీక్ష.....



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్, ఐఏఎస్ అధ్యక్షతన సోమవారం జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, పెండింగ్ ఫైళ్లు, బడ్జెట్ కేటాయింపులు, సిబ్బంది వేతనాలు, పార్కుల నిర్వహణ, రోడ్లు-డ్రైనేజీలు, 'బిల్డ్ నౌ' దరఖాస్తులు, ఫాగింగ్ పనులపై చర్చించారు. పెండింగ్ ఫైళ్లు త్వరగా క్లియర్ చేయాలని, ప్రజా సమస్యలను గడువులోగా పరిష్కరించాలని, ఫాగింగ్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు.

# న్యాయవాది బి.మల్లయ్య హత్య తీవ్రంగా ఖండనీయం.. జగిత్యాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న బి.మల్లయ్యను దారుణంగా హత్య చేయడం అత్యంత హేయమైన చర్య అని, దీన్ని జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. ఈ దుర్ఘటనకు నిరసనగా కోర్టు ప్రాంగణంలో రెండు నిమిషాలు మౌనం పాటించి, కోర్టు ముందు న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హత్యకు కారణమైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కేవలం ఇరవై రోజుల క్రితమే తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు పట్టించుకోకపోవడం వల్లనే ఈ సంఘటన జరిగిందని ఆరోపించారు. బాధ్యులైన పోలీసు అధికారులపై కూడా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ స్పష్టం చేసింది. న్యాయవాదుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేసిన న్యాయవాదులు.. రాష్ట్రంలో తక్షణమే 'న్యాయవాదుల రక్షణ చట్టం' అమలు చేసి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్ర నర్సయ్య, ఉపాధ్యక్షులు మర్రిపెల్లి సత్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి అందే మారుతితో పాటు పలువురు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# భూమి మాది.. ఉద్యోగాలు మా వారికే కావాలి"

### దివిస్ కంపెనీలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం: బిఆర్ఎస్వి హెచ్చరిక

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 04(క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ పరిధిలోని ప్రముఖ దివిస్ లాబొరేటరీస్,ఇతర కంపెనీల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిఆర్ఎస్వి డిమాండ్ చేస్తోంది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు నలపరాజు రమేష్ మాట్లాడుతూ...కంపెనీ స్థాపన కోసం మా రైతుల భూములు తీసుకున్నారు. కంపెనీ వల్ల వచ్చే కాలుష్యాన్ని మా గ్రామాల ప్రజలే భరించాల్సి వస్తోంది. కానీ ఉద్యోగాలు మాత్రం ఆంధ్ర రాష్ట్రం వారికే ఇస్తున్నారు. ఇది తెలంగాణ యువతకు చేస్తున్న అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్వి డిమాండ్స్ దివిస్ కంపెనీలో 100% స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి. చుట్టుపక్కల గ్రామాల కాలుష్య సమస్యను వెంటనే పరిష్కరించాలి. కంపెనీ వల్ల భూగర్భ జలాలు, పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మునుగోడు నియోజకవర్గంలో సాగునీరు లేక, చదువుకున్న యువతకు ఉపాధి లేక యువకులు రోడ్లపైకి వచ్చే దుస్థితి ఏర్పడింది. దీనికి కంపెనీ యాజమాన్యం బాధ్యత తీసుకోవాలి. వెంటనే మా డిమాండ్లు నెరవేర్చని యెడల, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తాం. అవసరమైతే కంపెనీని నడవనివ్వం. తెలంగాణ యువకుల హక్కుల కోసం చివరి వరకు పోరాడతాం" అని




బిఆర్ఎస్వి నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మునుగోడు ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు లింగస్వామి కార్యదర్శి గుమ్మాల ప్రవీణ్ కుమార్, కార్యదర్శి ముటుకులోజు రాఘవ, పిల్లలమర్రి సాయి, గంగాదేవి శివ, పానుగోతు తరుణ్ నాయక్, గట్టు హరి సుందర్, అరుణ్, ఎండీ అత్తు,శమల చింటు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సీఎంసీ కమిషనర్ సృజన సమీక్ష..
# అధికారుల దృష్టికి స్థానికుల వినతులు





**కూకట్ పల్లి, ఆగస్ట్ 04 (క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ సృజన మంగళవారం బాలానగర్ డివిజన్ రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ప్రజా సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. సమావేశానికి హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కమిషనర్ సృజనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కరుగా వివరించాలని కోరారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ కల్యాణినగర్ కాలనీ తీవ్ర ముంపునకు గురవుతోందని, కాలనీ మొత్తం నీటిలో మునిగిపోతున్నందున శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే చెరబండరాజునగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వివిధ కాలనీల ప్రతినిధులు, స్థానిక ప్రజలు డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వర్షపు నీటి పారుదల, తాగునీటి సరఫరా తదితర సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. "ప్రతి సమస్యను నమోదు చేస్తున్నాం.. నాలుగు నెలల తర్వాత మళ్లీ వస్తా" -- కమిషనర్ సృజన సమావేశంలో కమిషనర్ సృజన మాట్లాడుతూ ప్రజలు సూచించిన ప్రతి సమస్యను అధికారులు నమోదు చేస్తున్నారని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తన పరిధిలోని ప్రతి డివిజన్‌ను క్రమం తప్పకుండా సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. సమస్యలను కేవలం నమోదు చేయడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారంలో ఎంత పురోగతి సాధించామో తెలియజేయడానికి నాలుగు నుంచి ఐదు నెలల తర్వాత మళ్లీ అదే ప్రాంతానికి వచ్చి ప్రజలతో సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, కాంగ్రెస్ ఏ-బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బందీగా బాల నరసింహ, మేడ్చల్ ఫిషర్‌మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న కుమార్, కల్యాణినగర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డా. కిరణ్, బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కవిత కాతురాయతో పాటు వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



# నేరాల జోలికొస్తే... ఉక్కుపాదమే!

**రౌడీషీటర్లకు ఇన్‌చార్జి డీఎస్పీ రవి కఠిన హెచ్చరిక**

**బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లపై ఉపేక్ష ఉండదని స్పష్టం**

**మిర్యాలగూడ సబ్‌డివిజన్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఆగస్టు 4:** నల్గొండ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మిర్యాలగూడ సబ్‌డివిజన్ పరిధిలో రౌడీషీటర్లకు మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు ఇన్‌చార్జి డీఎస్పీ జి. రవి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, నేరాలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీయిజం, బెదిరింపులు, దౌర్జన్యాలు, అక్రమ వసూళ్లు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డీఎస్పీ స్పష్టం చేశారు. అవసరమైతే నిర్బంధ చర్యలు కూడా చేపడతామని తెలిపారు. రౌడీషీటర్లు నివాసం మార్చినా లేదా పోలీస్‌స్టేషన్ పరిధి దాటి ఇతర ప్రాంతాల్లో నివసించాలన్నా సంబంధిత పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసుల పిలుపు మేరకు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని, కోర్టు విధించిన బెయిల్ షరతులను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అక్రమ ఆయుధాలు కలిగి ఉండడం, బాధితులు లేదా సాక్షులను బెదిరించడం, గొడవలు సృష్టించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త నేరాల్లో ప్రమేయం ఉన్నట్లు తేలితే రౌడీషీట్ కొనసాగించడంతో పాటు అవసరమైన నివారణ చర్యలు కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు. రౌడీషీట్ శిక్ష కాదని, నేరాలను నివారించి ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు తీసుకునే ముందస్తు చర్య మాత్రమేనని డీఎస్పీ వివరించారు. పర్యవేక్షణలో ఉన్న వ్యక్తులు నిజంగా మార్పు చూపించి, నిర్దేశిత కాలం పాటు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ఉంటే సంబంధిత నిబంధనల ప్రకారం రౌడీషీట్ మూసివేతను సమర్థ అధికారి పరిశీలించే అవకాశం ఉంటుందని తెలిపారు. సమాజంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ సత్ప్రవర్తనతో జీవించాలని పిలుపునిచ్చారు. రౌడీషీటర్లలో చట్టంపై అవగాహన పెంపొందించి, నేరాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్య, పి.ఎన్.డి. ప్రసాద్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## విజయశ్రీ కాలనీలో ఘనంగా ప్రారంభమైన జేఏఆర్ ఇన్‌ఫ్రా కార్యాలయం

**జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**






క్రైమ్ మిర్రర్, ఎల్. బీ నగర్ : మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జేఏఆర్ ఇన్‌ఫ్రా కార్యాలయాన్ని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ రంగంలో నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో రాణిస్తూ ఉపాధి అవకాశాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. జేఏఆర్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్, మన్సూరాబాద్ డివిజన్ యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక సేవలు అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, జక్కిడి రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రఘువీర్ రెడ్డి ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వ్యాపారవేత్తలు, జేఏఆర్ ఇన్‌ఫ్రా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ముందు నిరసన హిందూ ధర్మాన్ని అవమానించడమే

**రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు.**

**బిజెపి జిల్లా నలువాల తిరుపతి, మర్రిపెల్లి సత్యమ్..**




**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** అయోధ్య రామ మందిరంలో విరాళాల చోరీ జరిగిందని దానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని గత మూడు రోజులుగా పార్లమెంటు వెలుపల లోపల ఇండి కూటమి పార్టీలు ధర్నాలు నిరసనలు చేస్తూ కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నలువాల తిరుపతి మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ రామ మందిరానికి సంబంధించిన విరాళాలలో 200 కోట్ల అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ స్వార్థంతో భక్తులలో అయోమయం సృష్టించి హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికి మాత్రమేనని అన్నారు. రాముడు లేదని రామాయణం లేదని రాముడు ఒక కల్పిత పాత్ర అంటూ సుప్రీంకోర్టులో వందలాది అఫిడవిట్లు దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీకి రాముని పేరు ఉచ్చరించే అర్హత లేదన్నారు. కరసేవలో పాల్గొన్న వేలాదిమంది కరసేవకులపై కాల్పులు జరిపి వందలాది మంది కరసేవకులను తుపాకీ గుండ్లకు బలిచేసి చచ్చిన శవాలను గోనె సంచుల్లో కట్టేసి సరయు నదిలో పడేసి రక్తాన్ని ఏరులు పారించిన సమాజ్ వాది పార్టీకి అయోధ్య రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు. గతంలో రాముడు ఒక కల్పిత పాత్ర అని రామ మందిర నిర్మాణాన్ని దశాబ్దాల పాటు అడ్డుకున్న పార్టీలు ఇప్పుడు హిందువుల విశ్వాసాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ ల నేతృత్వంలో కోట్లాది హిందువుల శతాబ్దాల కల నెరవేరితే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఒకపక్క ఏ చిన్న లోపం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన ఇండి కూటమి పార్టీలు చౌకబారు విమర్శలు చేయడం సరికాదన్నారు. సమగ్ర దర్యాప్తు కొరకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసిందని విచారణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగాలనే ఉద్దేశంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చెంపత్ రాయ్ మరియు ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా నైతిక బాధ్యత వహిస్తూ తమ తమ పదవులకు రాజీనామా చేసిన విషయాన్ని ప్రతిపక్ష పార్టీ నాయకులు గుర్తెరగాలని అన్నారు. కాసింత గుడి కట్టడానికి జరిగిన కర సేవలో పాల్గొనని మందిర నిర్మాణానికి అణాపైసా విరాళం ఇవ్వని భవ్యమైన రామ మందిరం నిర్మాణ అంకురార్పణ కార్యక్రమంలో పాల్గొనకుండ ఉన్న పార్టీలు ప్రపంచ దేశాల నేతల సమక్షంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన బాల రాముని పట్టాభిషేకానికి హాజరుకాని పార్టీల నేతలకు రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అయోధ్యలోని రామ మందిరానికి భక్తులు సమర్పించిన కానుకలు లాకర్లలో భద్రంగానే ఉన్నాయని రామతీర్థ క్షేత్ర ట్రస్టు ప్రకటించినప్పటికీని విచారణను ప్రభావితం చేయకూడదని ఉన్నతమైన విలువలతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పరచిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు ప్రతిపక్షాలు పాల్పడుతున్నాయని అన్నారు. రాముడి అక్షింతలను రేషన్ బియ్యం తో పోల్చిన జైశ్రీరామ్ అంటే పై నుండి డబ్బులు వస్తాయా అని ప్రశ్నించి హిందూ దేవి దేవతలను అవమానించడమే కాకుండా రాముడి చేతిలో బాణం ఉంటుందని అందుకే రాముడు హింస వాదని పార్లమెంటు సాక్షిగా పేర్కొన్న రాహుల్ గాంధీ తో పాటు ఇండికూటమి పార్టీలకు పార్లమెంట్ ముందు నిరసన తెలియజేసే హక్కు లేదని అన్నారు. కేరళ రాష్ట్రంలోనిఅయ్యప్ప ఆలయంలోని బంగారు మకర తోరణాన్ని కరిగించి అమ్ముకున్న కాంగ్రెస్ మిత్ర పక్షం కమ్యూనిస్టు ప్రభుత్వం హయాంలో జరిగిన అవినీతి గురించి ఎందుకు మాట్లాడం లేదని ప్రశ్నించారు. రానున్న ఆరు నెలల్లో ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఇండి కూటమి పార్టీలు ప్రణాళిక బద్దంగా జరిపించిన చోరీ అని అన్నారు. నిందితుడు టిన్ను యాదవ్ సమాజ్ వాది పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ల మధ్య గత ఏడాది కాలంగా జరిగిన కాల్ డేటాను చూస్తే అర్థమవుతుందని ఇండి కూటమి నాయకులు గుర్తెరగాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి జంబర్తి దివాకర్ మాజీ ప్రధాన కార్యదర్శి రాగిళ్ల సత్యనారాయణ, ఇట్నేని రమేశ్, గర్వందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు..




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.